# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 27 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 200 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ ఋతువు , సూర్యోదయం : 06:22 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉపఎన్నికలు

న్యూఢిల్లీ, నవంబర్ 26 (ప్రజాజ్యోతి: ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన

మిగతా 2లో..

## గ్రూప్ 2 ఎగ్జామ్ యధాతదం

### టీజీపీఎస్సీ కీలక ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 26(ప్రజాజ్యోతి: టీజీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. ఎగ్జామ్ లు యథాతథంగా షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని.. వాయిదా ప్రసక్తి ఉండదని టీజీపీఎస్సీ క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. 783 పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. డిసెంబరు 15వ , 16 తేదీల్లో.. ఉదయం 10 గంటల నుంచి

మిగతా 2లో..

## ఇచ్చిన మాట ప్రకారం

# కులగణన

### కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

### రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం

### ఏఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్‌లో సిఎం రేవంత్



న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజాజ్యోతి: తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు

మిగతా 2లో..

## తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

- త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు
- త్వరగా పూర్తి చేస్తామని హామీ



న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజాజ్యోతి: రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి

మిగతా 2లో..



## సరికొత్త జోష్‌తో సింగరేణి వైభవం

### కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి

# సరికొత్త జోష్

134 యేళ్ళ సింగరేణి ప్రస్తుత ఏడాది కాలంగా సరికొత్త జోష్ తో ముందుకు వెళుతూ ప్రపంచంలో తన వైభవాన్ని చాటుకుంటుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్దేశిత లక్ష్యాన్ని నిర్ణయత్మకంగా చేరువై.. బొగ్గు తవ్వకాలలో తన మెటిని ప్రదర్శించుకుంది. ఏ ప్రభుత్వరంగ సంస్థ చెల్లించని లాభాల వాటాను తన ఉద్యోగులకు (కాంట్రాక్ట్ కార్మికులతో సహా) అత్యధికంగా చెల్లించి.. సంస్థ వృద్ధికి తోడ్పడే వారి పట్ల సిరులమాగానికి ఉన్న విశ్వసనీయతను చాటుకుంది. దీనితోపాటు బొగ్గు తవ్వకాలలో దూకుడు, వ్యాపార విస్తరణలో ముందు చూపు, కొత్త ఉద్యోగాలు, సమయానుసారం పదోన్నతులు, కార్మిక సంక్షేమంలో మరో ముందడుగు వేస్తూ గతాన్ని మించిన జోష్ తో సంస్థ ఈ యేడు పనిచేస్తోంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి తీసుకున్న సముచిత నిర్ణయాలే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

- బొగ్గు తవ్వకాలలో దూకుడు.. వ్యాపార విస్తరణలో ముందు చూపు
- కార్మికుల సంక్షేమం, కొత్త ఉద్యోగాలకు అవకాశం
- ప్రభుత్వ దిశ నిర్ధేశంతో కొత్త వైభవం
- రేవంత్, భట్టి , బలరాం ల కలయికతో సంస్థ బలమైన అడుగులు
- కొత్త గనుల అన్వేషణ, వ్యాపార విస్తరణ ప్రణాళికలు
- సంస్థ పటిష్టతకు మరిన్ని నిర్ణయాలు..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి / నవంబర్ 26 ( ప్రజాజ్యోతి) :

సింగరేణి పై సర్కార్ పట్టు..

అప్పటివరకు ప్రైవేటీకరణ, బకాయిల భారం, కొత్త గనుల సమస్యలతో సంస్థ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని దేశమంతా ప్రచారం జోరుగా నడుస్తోంది. అప్పుడే రాష్ట్రంలో ప్రభుత్వం చేజిక్కించుకున్న కాంగ్రెస్ సంస్థ పై శ్రద్ధ వహించింది. నెలరోజుల వ్యవధిలోనే సంస్థ సీఎండి ని మార్చి ప్రక్షాళన వైపు అడుగు వేసింది. అయితే కొత్త చైర్మన్ ను నియమించడంలో సర్కార్ పెద్దలు వినూత్నంగా ఆలోచించారు. అప్పటికే ఐదేళ్ల అనుభవంతో సంస్థలోని అన్ని విభాగాలపై పట్టున్న బలరాంకు ఈ బాధ్యతలు అప్పగించి దిశా నిర్దేశం చేశారు. అది మొదలు సంస్థ పనితీరు మరింత మెరుగుపడుతూ అత్యధిక అభివృద్ధి వైపు అడుగులు వేసింది. గత ఆర్థిక ఏడాది నిర్దేశిత లక్ష్యానికి చేరువయ్యేందుకు మూడు నెలల సమయమే ఉన్నా.. నయా ప్రభుత్వం, సిఎండి ఇచ్చిన జోష్ తో అధికారులు కార్మికులు సమన్వయంతో పని చేసి లక్ష్యాన్ని పూర్తి చేశారు. చరిత్రలో ఎన్నడు చూడని లాభాలను సింగరేణి ఆ యేడు అర్జించింది. దీంతోపాటు డిప్యూటీ సీఎం సంస్థపై మరింత దృష్టి సారించడం, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడం, సిఎండి సైతం

మిగతా 12లో..

## డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి

12లో

## గెలిస్తే సరేసరి.. లేకుంటే ట్యాంపరింగా?

### కెఎ పాల్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజాజ్యోతి: గెలిస్తే ఇవిఎంలు మంచివి..లేకుంటే చెడ్డవా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకుని రావాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్

మిగతా 12లో..

## డిసెంబర్ 4న పెద్దపల్లిలో సీఎం విజయోత్సవ సభ..

### నియామక పత్రాలు అందజేయనున్న సీఎం 9 వేల మంది అభ్యర్థులకు అందజేసే అవకాశం

హైదరాబాద్, నవంబర్ 26(ప్రజాజ్యోతి: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 4న పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై గ్రూప్ 4 తో పాటు వివిధ పరీక్షల్లో రిక్రూటైన

మిగతా 12లో..

## జర్నలిస్టులకు ఇల్లస్థలాల వ్యవహారం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలకులదే పాపం మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,నవంబర్26(ప్రజాజ్యోతి: జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విషయంపై మంగళవారం

మిగతా 12లో..

## మాగనూరు పాఠశాలలో మూడోసారి ఫుడ్ పాయిజన్

- 30 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత
- విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే నేతలు
- ఇద్దరిని మహబూబ్ నగర్ జనరల్ ఆస్పత్రికి తరలింపు
- వైద్యులకు సూచనలందించిన డిఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మీ



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 26 (ప్రజా జ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేగిన మాగనూరు పాఠశాల ఫుడ్ పాయిజన్ సంఘటన వారం రోజులు గడవక ముందే మరోసారి మధ్యాహ్న భోజనం తిన్న 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో గత బుధవారం రోజు ఫుడ్ పాయిజన్ జరిగి వందమంది విద్యార్థులు అస్వస్థకు గురికాగా 15 మంది విద్యార్థులు మహబూబ్ నగర్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. తిరిగి మంగళవారం రోజు మధ్యాహ్న భోజనం తిన్న 30 మంది విద్యార్థులు వాంతులు విరోచనాలు కడుపునొప్పితో అస్వస్థతకు గురయ్యారు .వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మక్తల్ ప్రభుత్వాసుపత్రిలో ముందుగా 28 మంది విద్యార్థులు చికిత్స పొందగా అందులో నేత్ర అనే 9వ తరగతి విద్యార్థిని పరిస్థితి

మిగతా 12లో..

## రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్

### మెట్రో విస్తరణపై సిఎంతో చర్చించామన్న ఎన్‌విఎస్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్26(ప్రజాజ్యోతి: ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. మెట్రో రైలు ఏడేళ్లు పూర్తిచేసుకుందని.. ఇది నగర వాసులకే కాకుండా తెలంగాణకు గర్వకారణమని చెప్పారు.'మెట్రో రైలు మొదటి దశ నిర్మాణం సమయంలో నా దిష్టి బొమ్మలు దహనం చేశారు. అలా చేసినవాళ్లే నేడు పూలదండలతో సత్కరిస్తున్నారు.

ముంబయి, చెన్నైలో భారీగా ఖర్చు చేసి మెట్రో విస్తరిస్తున్నారు. దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేకపోవడం వల్ల మూడో స్థానంలో ఉన్నాం. విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించాం. మొత్తం మూడు కారిడార్లు విమానాశ్రయానికి కలిపేలా రెండో దశ ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్ చేశాం. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపించాం. మేడ్చల్ వైపు కారిడార్ కోసం డిమాండ్లు వస్తున్నాయి. మెట్రో రైలు కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. రెండో దశ పూర్తయితే మరింత పురోగతి సాధిస్తాం' అని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

- ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు
- బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం
- కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ, నవంబర్ 26(ప్రజాజ్యోతి: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఇందుగలడు..అందు లేడని లేదు..సర్వం అదానీ!

రాజకీయంగా దేశంలో రెండవ అతి పెద్ద రాష్ట్రం మహారాష్ట్రలో భారీ విజయ సాధించటంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆనందోత్సహాలు జరుపుకుంటున్నాయి. ఇదే సమయంలో కేంద్రంలోని అధికార పార్టీకి అదానీ వ్యవహారం తల నొప్పిగా మారింది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీకి గత కొన్నేళ్ళుగా అదానీ విషయంలో ప్రతిపక్షాల నుంచి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అమెరికాలో గౌతమ్ అదానీపై క్రిమినల్ కేసు నమోదు కావటంతో ఇక్కడ ప్రధానీ మోడీ పరిస్థితి ఇరకాటంలో పడ్డట్టైంది. పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం చెలరేగింది. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ద్వారా విచారణ జరిపించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పార్లమెంటులో దీనిపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించింది. ఈ గందరగోళం మధ్య ఉభయ సభలు వాయిదాపడ్డాయి, తగిన వివరణ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అదానీ విషయంలో ప్రభుత్వ తీరును ఆప్, తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర పార్టీల ఎంపీలూ తప్పుబట్టారు. అదానీ కంపెనీలు కేంద్ర బిందువుగా గత నాలుగైదు రోజులుగా దేశవ్యాప్తంగా దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇక, రెండు తెలుగు రాష్ట్రాలలోనూ రాజకీయం అదానీ వ్యవహారం చుట్టే నడుస్తోంది. ఏపీ, తెలంగాణలో ఇప్పుడు ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పత్రికా సమావేశంలో.. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం విరాళం సేకరించడంపై కొందరు పాత్రికేయులు రాహుల్‌గాంధీని అడిగారు. ఒకపక్క సీఎం రేవంత్‌రెడ్డి విరాళాలు సేకరిస్తుంటే.. మరోపక్క మీరు ఎలా అదానీ తప్పులను ప్రశ్నిస్తారని రాహుల్ వద్ద ప్రస్తావించారు. ఇది తెలంగాణలో చర్చనీయమైంది. అదానీ విషయంలో తను గతంలోనే నేను వివరణ ఇచ్చానని... రాహుల్ కూడా అదానీపై తన పోరాటాన్ని విస్పష్టంగా ప్రజలకు వెల్లడించారని సీఎం రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏదైనా అంశంలో టెండర్లు పిలిస్తే.. అదానీనే కాదు.. అంబానీ, టాటా, బిర్లా వంటి వారు ఎవరైనాసరే.. నిబంధనల ప్రకారం ఆ టెండర్లను దక్కించుకుంటే.. వారికి రాజ్యాంగబద్ధమైన రక్షణ ఉంటుందని, వారు పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందని రాహుల్‌గాంధీ స్పష్టంగా వివరించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పదే పదే అదానీ విరాళం వ్యవహారాన్ని ప్రస్తావిస్తోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డీ గులాబీ నేతలపై ఎదురుదాడికి దిగారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అదానీ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలు చాలానే ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. అంతే కాదు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి అదానీ గ్రూప్ ఇస్తాన న్న రూ.100 కోట్ల విరాళాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా లేదని సీఎం ప్రకటించారు. పక్క రాష్ట్రాలు, దేశాల్లో అదానీ గ్రూప్ కంపెనీల విషయంలో జరుగుతున్నవివాదానికి.. తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. క, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో కూడా అదానీ-జగన్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంపై అధికార టీడీపీ ఎలా వ్యవహరిస్తుంది అనేది ఆసక్తిని కలిగిస్తోంది. రాష్ట్రంలో జగన్ రాజకీయ ప్రత్యర్థి కాగా..కేంద్రంలో బీజేపీ మిత్రపక్షంగా ఉంది. మోడీ, అదానీ అత్యంత సన్నిహితులు అనే విషయం బహిరంగ రహస్యమే. ఇప్పుడు దీనిపై పార్లమెంట్లో టీడీపీ ఎలా వ్యవహరిస్తుందో చూడాల్సి వుంది. కాగా. అదానీతో ఒప్పందానికి సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి తేలుకుట్టిన దొంగలా వ్యవహరిస్తున్నారని లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ. లక్ష కోట్ల భారం పడుతుందని విమర్శిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉండగా దీనిపై విమర్శలు చేసిన తెదేపా నాయకులు ఇప్పుడు నోరెత్తకపోవటం విచిత్రంగా ఉంది. ఒప్పందంలో రూ. 2,029 కోట్ల అవినీతి ఉందని, అందులో రూ. 1,757 కోట్లు జగన్‌కు అందినట్లు అమెరికా న్యాయవిభాగం తేల్చిన విషయం తెలిసిందే. యూనిట్ రూ. 1.99కు వచ్చే విద్యుత్తును రూ. 2.49 చొప్పున కొనడానికి ఎందుకు ఒప్పందం చేసుకున్నారనేది ఆరోపణ. టీడీపీ సర్కార్ జగన్‌పై కనీస విచారణకు సిద్ధపడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మౌనం వీడి జగన్‌పై చర్యలు తీసుకోవాలి. మరోవైపు, అదానీ కేసులో ఇప్పుడు మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గౌతమ్ అదానీతో పాటు ఆయన సోదరుడి కుమారుడు సాగర్ అదానీకి యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (యూఎస్ ఎస్ఈసీ) సమన్లు జారీ చేసింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను పొందడానికి రూ.2,200 కోట్లు లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమకు వివరణ ఇవ్వాలని కోరింది. 21 రోజుల లోపు సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది.నోటీసులకు స్పందించకపోతే తీర్పు వ్యతిరేకంగా వెలువడుతుందని యూఎస్ ఎస్ఈసీ హెచ్చరించింది. అదానీ వ్యవహారంలో ఆరోపణలు రుజువైతే..ఇటు ప్రజాకోర్టులో కూడాచాలా మందికి శిక్షలు తప్పవు!!

## పాటల రచయిత కులశేఖర్ కన్నుమూత

హైదరాబాద్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి: టాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ పాటల రచయిత కులశేఖర్ కన్నుమూశారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన మంగళవారం తుది శ్వాస విడిచారు. దీంతో పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు కుల శేఖర్ మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 100 సినిమాలకి పైగా పాటలు రాసి తిరుగులేని రైటర్ గా ఎదిగిన కులశేఖర్.. 15, ఆగస్ట్ 1971న సింహాచలంలో జన్మించారు. స్కూల్లో ఉన్నప్పుడు పాటలు రాసి బహుమతులు అందుకున్నారు కులశేఖర్. తర్వాత జర్నలిస్టుగా కెరీర్ మొదలుపెట్టారు. సాహిత్యం మీద ఆసక్తి ఉండడంతో సిరివెన్నెల సీతారామశాస్త్రి దగ్గర శిష్యరికం చేస్తూ సినీ గీతాల రచనలో మెళకువలు తెలుసుకున్నారు. తర్వాత తేజ దర్శకత్వంలో రామోజీరావు నిర్మించిన 'చిత్రం' సినిమాతో గేయ రచయితగా పరిచయం అయ్యాడు. చిత్రంలో పాటలన్నీ ఆయనే రాశారు. ఆర్.పి.పట్నాయక్, తేజలతో కలిసి అనేక సినిమాలకు పనిచేశారు. చిత్రం, జయం, రామ్మా! చిలకమ్మా, ఘర్షణ, వసంతం, నువ్వు నేను, ఔనన్నా కాదన్నా, మృగరాజు, సుబ్బు వంటి చిత్రాలకు ఆయన సాహిత్యం అందించి గుర్తింపు తెచ్చుకున్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం కులగణన

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.
అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్



గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందన్ని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రోయాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన



నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.
తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు అరెస్ట్

### తీవ్రంగా ఖండించిన భారత్

న్యూఢిల్లీ, నవంబర్ 26(ప్రజాజ్యోతి: బంగ్లాదేశ్‌లోని హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణదాస్‌ను అరెస్ట్ చేయడం, ఆయనకు బెయిల్ నిరాకరించడంపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, మైనార్టీలకు భద్రత కల్పించాలని అధికారులను కోరింది. చిన్మోయ్ కృష్ణదాస్ అరెస్టుకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న మైనార్టీలపై దాడులు ఆందోళనకరమని వ్యాఖ్యానించింది. "బంగ్లాదేశ్ సమ్మిలిత్ సనాతన్ జాగ్రన్ జోటే ప్రతినిధి, హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణదాస్‌ను అరెస్టు చేయడం, బెయిల్ నిరాకరించడం పట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నాం. బంగ్లాదేశ్ లో మైనార్టీల ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడులు జరిగాయి. అలాగే చోరీలు, దేవతా విగ్రహాలు, దేవాలయాలు ధ్వంసం జరిగాయి. వాటికి సంబంధించి అనేక కేసులు నమోదయ్యాయి. అలాంటి సంఘటనలకు పాల్పడినవారు పరారీలో ఉన్నారు. శాంతియుతంగా న్యాయబద్ధమైన డిమాండ్లను కోరే హిందూ నాయకుడిపై ఆరోపణలు చేయడం దురదృష్టకరం" అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్‌లో చిన్మోయ్ కృష్ణదాస్‌ను అరెస్ట్ చేయడంపై ఇశా ఫౌండేషన్ అధినేత జగ్గీ వాసుదేవ్ స్పందించారు. "ప్రజాస్వామ్యయుత దేశం మతతత్వ, నిరంకుశ దేశంగా మారడం వల్ల ఎలా విచ్ఛిన్నమవుతుందో చూస్తున్నాం. ప్రజాస్వామ్యం విలువలను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. మతం, జనాభా ఆధారంగా హింసించడం ప్రజాస్వామ్య దేశాల మార్గం కాదు. దురదృష్టవశాత్తు మన పొరుగు దేశం ప్రజాస్వామ్య సూత్రాలను వదిలేసింది. పౌరులందరికీ వారి అవసరాలు, నమ్మకాల ప్రకారం జీవించే హక్కు ఉంది. అలాంటి ప్రజాస్వామ్య దేశాన్ని తిరిగి నిర్మించడం బంగ్లాదేశ్‌లోని ప్రతి పౌరుడి బాధ్యత" అని జగ్గీ వాసుదేవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్ అక్టోబరు 30న బంగ్లాదేశ్‌లోని ఢాకాలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరచారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో చిన్మయ్ కృష్ణదాస్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు, ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో సోమవారం అరెస్టు చేశారు. దాస్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు డిటెక్టివ్ బ్రాంచ్ ప్రతినిధి రెజాల్ కరీం తెలిపారు. ఛటోగ్రామ్ పోలీస్ స్టేషన్‌కు చిన్మయ్ కృష్ణదాస్‌ను అప్పగించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు, హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టును పలు హిందూ సంఘాలు ఖండించాయి. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశాయి.

## రామగుండంలో రూ. కోటి 30 లక్షల గంజాయి దహనం

రామగుండం, నవంబర్ 26(ప్రజాజ్యోతి: పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో పట్టుబడ్డ రూ.కోటి 30 లక్షల విలువగల గంజాయిని డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మానకొండూరు వద్ద పోలీసులు దహనం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ 2021 నుంచి వివిధ పోలీసు స్టేషన్‌లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల నుంచి 521.544 కిలోల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని ఎఫ్ఎస్ఎల్ కోసం శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేశామన్నారు. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు రూ. 1,30,38,600 వివరించారు. అక్రమార్జనలో భాగంగా గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం స్థానిక, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరైనా గంజాయి , ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉపఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.

## గ్రూప్ 2 ఎగ్జామ్ యధాతదం

మొదటిపేజీ తరువాయి..

మధ్యాహ్నం 12.30 గంటల వరకు..రెండు రోజులు 4 పేపర్లను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో ప్రస్తుతం గ్రూప్ 2 ఎగ్జామ్ లు వాయిదా పడుతున్నాయని వార్తలు వైరల్ గా మారాయి. దీనికి ప్రధాన కారణం ఆర్ ఆర్ బీ టెక్నికల్ ఎగ్జామ్ లు కూడా.. డిసెంబరు 16 నుంచి 18 వరకు ఉన్నాయి. ఈ ఎగ్జామ్ లకు తెలంగాణ నుంచి అభ్యర్థులు పోటీ పడుతున్నారంట.దీంతో టీజీపీఎస్సీ ఇప్పటికే డిసెంబర్ 16, 17 తేదీల్లో గ్రూప్ 2 ఎగ్జామ్ లను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 9 హాల్ టికెట్ లు సైతం డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో అభ్యర్థులు మాత్రం.. ఒక్కసారిగా గందర గోళానికి గురైనట్లు తెలుస్తోంది. కొంతమంది తాము.. ఒకే రోజు ఎగ్జామ్ లు ఉండం వల్ల నష్టపోతామని.. ఆర్ఆర్బీ కేంద్రం నిర్వహిస్తుంది. అన్ని రాష్ట్రాలలో పోటీ ఉంటుంది. అందుకే.. టీజీపీఎస్సీ అధికారులు దీనిపై స్పందించి ఎగ్జామ్ లను వాయిదా వేయాలని కొంత మంది అభ్యర్థులు టీజీపీఎస్సీని కోరినట్లు తెలుస్తోంది.

## ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని పూర్తిగా చదవలేదు

### లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
### 29న సీడబ్ల్యూసీ సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 26(ప్రజాజ్యోతి: ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు. సంవిధాన్ రక్షక్ అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి



మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు. మహారాష్ట్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాలను మూటగట్టుకున్న నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం కాబోతోంది. ఈ నెల 29న సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని అగ్ర నేతలందరూ ఈ సమావేశంలో పాల్గొంటారు. మహారాష్ట్ర, హర్యానాల్లో గెలిచేందుకు మంచి అవకాశాలున్నా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడగానికి కారణాలు ఏమిటి..? లోపాలు ఎక్కడున్నాయ్..? అనే అంశాలు సీడబ్ల్యూ సమావేశంలో చర్చకు రానున్నాయి. అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించనున్నారు. కాగా, ఈ మధ్య కాలంలో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో, ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయాలను చవిచూసింది. ఆ రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదేనన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ ఉంది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. హర్యానాలో పూర్తిగా అధికార బీజేపీకి వ్యతిరేక పవనాలు వీచినా.. ఆ పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోలేకపోయింది. మహారాష్ట్రలో కూడా మహాయుతి కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. కానీ ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి దాన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో విఫలమైంది.

# ఇజ్రాయెల్‌పై 250 రాకెట్స్ ప్రయోగించిన హెజ్బొల్లా..

## ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత

గాజా, నవంబర్26(ప్రజాజ్యోతి: ఇజ్రాయెల్, హెూజ్బొల్లా మధ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత మోగుతోంది. తాజాగా హెూజ్బొల్లా మిలిటెంట్ సంస్థ ఇజ్రాయెల్‌పై రాకెట్స్ వర్షం కురిపించింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 250 రాకెట్స్‌ను ఇజ్రాయెల్‌పైకి ఎక్కుపెట్టింది. హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ చరిత్రలో ఇదొక అతిపెద్ద దాడిగా ఆ సంస్థ ప్రకటించింది. ఇప్పటికే లెబనాన్ భూభాగంలోకి చొచ్చుకుపోయిన ఇజ్రాయెల్.. అక్కడ వరుస దాడులతో హమాస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. హమాస్ అనుబంధ సంస్థ అయిన హెజ్బొల్లాను కూడా అంతమొందించేందుకు ఇజ్రాయెల్ కంకణం కట్టుకున్నట్లు యుద్ధం చేస్తోంది. అందులో భాగంగానే హెజ్బొల్లా మిలిటెంట్స్‌కు గట్టి పట్టున్న దక్షిణ బేరూట్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో డజన్ల కొద్ది పౌరులు చనిపోయారు. భారీ అంతస్తుల భవనాలు నేలకూలాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి సంఖ్య ఎంతో కూడా కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. హెజ్బొల్లాకు స్థావరాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ చేసిన ఈ దాడికి హెజ్బొల్లా ప్రతీకారంతో రగిలిపోయింది. ఇక సమయం వృథా చేసి లాభం లేదనే నిర్ణయానికొచ్చిన హెజ్బొల్లా మిలిటెంట్స్... ఈసారి గోడౌన్లోంచి రాకెట్స్ బయటికి తీశారు. ఒకదాని తరువాత మరొకటి అన్నట్లు ఏకకాలంలో ఇజ్రాయెల్‌లోని నాలుగు లక్ష్యాలను టార్గెట్ చేస్తూ 250 రాకెట్స్‌ను ప్రయోగించారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఆష్దాదా నేవల్ బేస్ లక్ష్యంగా హెజ్బొల్లా ఈ మిస్సైల్స్ దాడి జరిపింది. వెంటనే టెల్ అవివ్‌లోని మిలిటరీ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని అడ్వాన్స్‌డ్ రాకెట్స్ ప్రయోగించింది. అదే సమయంలో నగరానికి మరో వైపున ఉన్న గ్లిలాట్ ఆర్మీ ఇంటెలీజెన్స్ స్థావరంపై కూడా రాకెట్స్ గురిపెట్టింది. హెజ్బొల్లా వైపు నుండి 250 రాకెట్స్ దాడి జరిగినట్లుగా ఇజ్రాయెల్ డిఫెన్స్ వర్గాలు కూడా అంగీకరించాయి. హెజ్బొల్లా చేసిన మిస్సైల్స్ దాడుల్లో ఇదే అతిపెద్ద దాడిగా ఇజ్రాయెల్ రక్షణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. హెజ్బొల్లా ప్రయోగించిన రాకెట్స్‌లో కొన్నింటిని ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ విజయవంతంగా తిప్పికొట్టింది. ఇంకొన్ని రాకెట్స్ సెంట్రల్ ఇజ్రాయెల్‌పై పడ్డాయి. ఈ రాకెట్స్ ఎటాక్‌లో కొన్ని ఇళ్లు ధ్వంసమైనట్లుగా అసోసియేటెడ్ ఫ్రాన్స్ ప్రెస్ వెల్లడించింది. ఇంకొన్ని రాకెట్స్ ఏకంగా ఇజ్రాయెల్‌కి అతి ముఖ్యమైన టెల్ అవీవ్ నగరం వరకు చేరుకున్నాయని ఆ వార్తా సంస్థ తెలిపింది. ఇక్కడ కూడా రాకెట్స్ దాడిలో కొన్ని భవనాలు శిథిలమైనట్లు తెలుస్తోంది. ఏడుగురు గాయపడినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ వర్గాలు చెబుతున్నాయి. తాజా దాడులకంటే కొద్ది రోజుల ముందే హెజ్బొల్లా వైపు నుండి ఇజ్రాయెల్‌కు కాల్పుల విరమణకు ఒక ప్రతిపాదన వెళ్లింది. కానీ ఇజ్రాయెల్ అప్పుడు ఆ ప్రతిపాదనను లైట్ తీసుకుంది. అయితే, ఇటీవలే నెదర్లాండ్స్‌లోని ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. ఇజ్రాయెల్ మాజీ డిఫెన్స్ చీఫ్ గల్లంట్ యోవ్‌కు కూడా ఈ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. యుద్ధం పేరుతో లెబనాన్ గడ్డపై బెంజమిన్ నెతన్యాహు, గల్లంట్ సాగించిన మారణకాండను ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు తప్పుపట్టింది. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు చేసిన ఈ వ్యాఖ్యలతో ప్రపంచ దేశాల ముందు నెతన్యాహు ఒక దోషిలా నిలబడాల్సి వచ్చింది. హెజ్బొల్లా ప్రయోగించిన 250 రాకెట్స్ దాడి తరువాత తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని కాల్పుల విరమణ ఒప్పందానికి సూత్ర ప్రాయంగా అంగీకరించినట్లు సీఎన్ఎన్ తెలిపింది. అయితే, ఈ కాల్పుల విరమణకు కొన్ని షరతులు విధించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ఇజ్రాయెల్ తమ ఆధీనంలోకి తీసుకున్న భూభాగాన్ని తిరిగి ఇచ్చేందుకు బెంజమిన్ నో చెప్పినట్లు తెలుస్తోంది.

## యాదగిరిగుట్టలో డ్రగ్స్ కలకలం

యాదగిరిగుట్ట, నవంబర్26(ప్రజాజ్యోతి: డ్రగ్స్ మహమ్మారి ఇప్పుడు యాదగిరిగుట్టను కూడా తాకింది. ఎవ్వరూ ఊహించని విధంగా యాదగిరిగుట్ట మండలం రామాజీపేట యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో భారీగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పోలీసుల అదుపులో ఆరుగురు నిందితుల ఉన్నట్లు సమాచారం.యాదగిరిగుట్ట నుండి హైదరాబాద్ తరలిస్తుండగా భువనగిరి మండలం గూడూరు టోల్ గేట్ వద్ద పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా సభ్యులు.

**CHANGE OF NAME**

I, **Gejengulawar Sai Shanker S/o. Gejengulawar Laxman** R/o. H.No. 4-9-83/3, LBS nagar, Adilabad Town, my son Gajengula Tejansh (old name) I have changed my son name as **GEJENGULAWAR TEJANSH (New name)** for correction of my son old name to new and all relevant purposes in future.

**(Gejengulawar Sai Shanker)**
**Date:26-11-2024**

## సేవా జ్యోతిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, నవంబర్ 26(ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాబీబెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల పరిధిలోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్ తాండూర్ కే జి బి వి ప్రక్కన గల సేవాజ్యోతి శరణాలయం లో భారత





రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసినారు, అనంతరం విద్యార్థులు నినాదాలు చేసారు, రాజ్యాంగం రాజ్యాంగం భారత మాత రాజ్యాంగం అంటూ పలికారు, నేటి తరం పిల్లలకు తెలిచేట్లు చేయాలి అని శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగర దంపతులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం నిర్వాహకులు, మరియు మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం లో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం

బెల్లంపల్లి, నవంబర్ 26(ప్రజాజ్యోతి) మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో నెన్నెల మండలం గంగారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఉపాధిహామీ పనుల్లో వంద రోజులు పూర్తి చేసుకున్న సల్లూరి నరేష్, పంచాయతీ కార్మికుడు ఎల్కటూరి శంకర్ కు శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికే



ఆదర్శప్రాయమన్నారు. పేదల కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ అని,గతం లో కూడా ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ఉందని ప్రశంశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాల్లో ప్రజలు పాల్గొని సంక్షేమ అభివృద్ధి పథకాలను గుర్తించాలని కోరారు. ప్రజలను, పంచాయతీ కార్మికుల సేవలను ప్రభుత్వం ఎప్పటికి గుర్తిస్తుందన్నారు. అనంతరం త్రాగు నీటి బోర్ పంపు వద్ద ఇంకుడు గుంత నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల దేవేందర్,మల్లపల్లి శేఖర్,సల్ల స్వామి, రామాటేంకి రాజేందర్,అంకులు,ఓరేం హరీష్, రాయలింగు, కుమార్, టి ఎ కళ్యాణ్,ఫీల్డ్ అసిస్టెంట్ అంకయ్య, పంచాయతీ సిబ్బంది కుమారస్వామి,పాటశాల వంట కార్మిక మహిళ సిబ్బంది లస్మక్క,ఓదెక్క, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

దండేపల్లి, ప్రజాజ్యోతి: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగం దినోత్సవ కార్యక్రమన్ని అల్ ఇండియా అంబెద్కర్ యువజన సంఘ%శీ% ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కన్వినర్ కొల్లూరి




రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం విలువలు అందులో పొందుపార్చిన ప్రాథమిక హక్కులు, శాసనలు చట్టాలు డా "బి ఆర్ అంబెద్కర్ ప్రపంచంలో వున్నా అన్ని రాజ్యాంగలను చదివి భారత రాజ్యాంగన్ని రాయడం జరిగిందన్నారు. స్వేచ్ఛ సమానత్వం, లౌకికత్వ భిన్నత్వంలో ఏకత్వం ప్రజాస్వామ్య దేశంంగా విరాజీళ్ళడానికి కారణం పేద ధనిక తేడాలేకుండా మహిళలకు సమాన హక్కులు కల్పించినా మహనీయులు అంబెద్కర్ అన్నారు. మన భారత రాజ్యాంగం గొప్పతనన్ని హక్కులని యువత తెలుసుకొని దేశాభివృద్ధికి మందుకువెళ్లాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు ఆరెపల్లి రమేష్, అంబేద్కర్ సంఘము మండల కార్యదర్శి దుటసాయికుమార్, యూత్ అధ్యక్షుడు అట్కాపురం ప్రశాంత్, వినయ్ రాజ్, అంజి కళాశాల ప్రిన్సిపాల్ శోభా, కళాశాల సిబ్బంది భీమయ్య,నగేష్, దిలీప్, శ్రీనివాసశేఖర్, స్వామి , వెంకటేశ్వర్లు రావు, వెంకటస్వామి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి చైతన్య సభను విజయవంతం చేయాలి

దండేపల్లి, ప్రజాజ్యోతి : ఈ నేల 29 న మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవనంలో నిర్వహించే బిసి చైతన్య సభను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్. నీలకంఠేశ్వర్ గౌడ్ కోరారు., మంగళవారం దండేపల్లిలో ప్రెస్ క్లబ్




లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నేల 29 న మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవనంలో నిర్వహించే బిసి చైతన్య సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలోబిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ళ వెంకటేష్ ,ఖానాపూర్ ఇంచార్జీ సదిరి నర్సయ్య, మందమర్రి పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్,మండల ఇంచార్జి బొలిశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థి శైలజ కుటుంబాన్ని ఆదుకోవాలి

### అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఎఐఎఫ్డిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్

బెల్లంపల్లి, నవంబర్ 26(ప్రజాజ్యోతి) కొమురం భీమ్ జిల్లా వాంకిడి మండల గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల శైలజ మృతికి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థిసమాఖ్య(ఎఐఎఫ్డిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ సంతాపాన్ని తెలియజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ రాజ్యం లో గురుకులాలు మృత్యుకుహారాలుగా మారుతున్నాయని, ఆహారం విషతుల్యమై కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, ఆత్మహత్య చేసుకుని మరికొందరు విద్యార్థులు మరణిస్తున్నారని, పిల్లల మరణాలు తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగులుచుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 48 మరణాలు, 23 ఆత్మహత్యలు, 8 అనుమాదాస్పద మరణాలు, 13 అనారోగ్య మృతులు, నలుగురు ఫుడ్ పాయిజన్ తో చనిపోయారని, 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ప్రతిరోజు పేపర్లలో,వార్తలల్లో వస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని, విద్యార్థుల పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని, దానికి ఉదాహరణ వాంకిడి ప్రభుత్వ గిరిజన బాలిక ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని శైలజ మృతేనని,రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన గుప్పిట్లో ఉంచుకొని తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని,గత నెల 60 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రుల పాలయ్యారని, అందులో కొంతమంది కోలుకోగా ప్రైవేట్ ఆస్పత్రి మంచిర్యాల్ లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారని, అందులో ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని నిమ్స్ కి తరలించాలని ఒక విద్యార్థి ఆరోగ్యం మెరుగుపడగా ఇంటికి పంపించారని, మరో విద్యార్థిని శైలజ మరింత క్షీణించడంతో దాదాపు 27 రోజులు పాటు నిమ్స్ లో వెంటిలేటర్ పై చికిత్సను అందించారని, చివరికి శైలజ మృతదేహాన్ని అప్ప చెప్పారని,దీనికి కారణమైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, రాష్ట్రవ్యాప్తంగా కేవలం కొమరం భీం జిల్లాలోనే ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినప్పటికీ అటు ప్రభుత్వం కాని, ఇటు అధికారులు




కాని స్పందించలేదని, సరైన సమయంలో సమయస్ఫూర్తితో స్పందిస్తే గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు కాకపోయేయని, శైలజ అనే విద్యార్థిని మృతి చెందేది కాదని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి క్షమాపణ చెప్పాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా,5ఎకరాల భూమి ప్రభుత్వం తరఫున ఇవ్వాలని,వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని,ఈ ఘటనకు సంబంధించిన అధికారులపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని,క్రిమినల్ కేసులు బుక్ చేయించి అరెస్టు చేయించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను బేషరతుగా విడుదల చేయాలని, లేనియెడల మా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఎఐఎఫ్డిఎస్) తోపాటు అన్ని పార్టీల, ప్రజాసంఘాల నాయకులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

## శైలజ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు

### రేపటి విద్యాసంస్థల బంద్ ని విజయవంతం చేయండి

కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 ప్రజా జ్యోతి కొమరం భీం జిల్లా కేంద్రం వాంకిడి మండలంలోని దాబా గ్రామంలో హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది మరణించినటువంటి శైలజ కుటుంబానికి న్యాయం చేయాలనీ, విద్యార్థి మృతికి జిల్లాలోని ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ఉ





న్నదని వెంటనే జిల్లా కలెక్టర్ ను మరియు డీటిడివో ని సస్పెండ్ చేయాలనీ, జిల్లా ఎస్సి, ఎస్టీ, బిసి మరియు గురుకులాల ఉన్నతాధికారులు కచ్చితంగా వసతి గృహలలో రోజు బస చేయాలనీ విద్యార్థి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఇవ్వాలని, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు పోరాటం ఆపేది లేదని భీస్మించుకొని కూర్చున్నారు కలెక్టర్ నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో శైలజ మృత దేహంతో రోడ్డు పై బైటయించి ధర్నా చేయడంతో పోలీసులకు, విద్యార్థి యువజన సంఘాల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది స్పష్టమైన హామీ ఇవ్వకుండానే పోలీసుల అత్యుత్సాహంతో బలవంతంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులను కట్టడి చేసి మృత దేహాన్ని వారి కుటుంబానికి బలవంతంగా ఇచ్చి దహనం చేసారు తూతూ మంత్రంగా నామమాత్రపు హామీలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు కాబట్టి అధికారుల నిర్లక్ష్యపు హామీలకు నిరసనగా విద్యా సంస్థలకు పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు ఇట్టి బంద్ ని ప్రయివేటు, ప్రభుత్వ యాజమాన్యాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరి చిరంజీవి దుర్గం. దినకర్ గొడిసెల కార్తిక్,గెడం. టికానంద్ జగజంపుల తిరుపతి మోహర్ల శ్రీకాంత్ అవిడపు ప్రణయ్, సెండే రాజ్ కుమార్ బావునే వికాస్, కోదురుపాక మహేష్ వడ్లూరి శ్రీకాంత్ కోట్రాంగి సాగర్, సోనూర్లే పొచ్చన్న జాడి తిరుపతి దుర్గం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

కాగజ్ నగర్ టౌన్ ,నవంబర్ 26 (ప్రజా జ్యోతి): హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని జాతీయ తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పరుస వెంకటేష్అన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ లో గల తెలంగాణ మాల మహానాడు కార్యాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాల



మహానాడు జిల్లా అధ్యక్షులు, పరుస వెంకటేష్ మరియు కార్యదర్శి తౌటి తిరుపతి మాట్లాడుతూ డిసెంబర్ 1న సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహ గర్జన సభకు కొమరం ఆసిఫాబాద్ జిల్లాలో నుండి మాల సోదరులందరూ ప్రతి ఒక్క మండలం నుండి ప్రతి ఒక్క గ్రామం నుండి మాల సోదర సోదరీమణులు అందరు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సలహాదారులు రెడ్డి గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటేష్, ఉపాధ్యక్షులు, ఎడ్ల శ్రీనివాస్, కోశాధికారి జూపాక చందు, సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్, మరియు జై భీమ్ సైనిక్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగ అలవాటు చేసుకోవాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

### ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో యోగ కేంద్రంను ప్రారంభించిన కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్26 ,( ప్రజాజ్యోతి ). నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగను ఒక భాగం చేసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలందరికీ యోగా చేరువయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్,







ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగ శిక్షణ కేంద్రాన్ని వైద్యశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగ ను భాగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగా కేంద్రంలో యోగ నిపుణులచే శిక్షణను అందివ్వడం జరుగుతుందన్నారు. యోగ వలన మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని యోగ సాధన చేయాలన్నారు. నిత్యం యోగ సాధన వల్ల ఎన్నో రకాలైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చునని, రోగ నిరోధక శక్తి అధికమవుతుందని తెలిపారు. యోగా శిక్షణ కేంద్రానికి అనుబంధంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 10 యోగ



ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ఎంవో సుమలత, ఆయుష్ విభాగపు వైద్యాధికారి గంగాదాస్, డిసిఎచ్ డా. సురేష్, తహసిల్దార్ రాజు, అధికారులు, వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగం ఆత్మ వంటిది

### కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్26 ,( ప్రజాజ్యోతి ). జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు, ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగం అనేది ఆత్మ వంటిదని





తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు అనేవి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతల కృషిని కొనియాడారు. ఆనాటి మేధావుల కృషి వల్ల మనకు పటిష్టమైన రాజ్యాంగం లభించిందన్నారు. అధికారులు, సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు, ప్రజలు రాజ్యాంగ విలువలు పాటిస్తూ దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి భవన, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్.

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి,నవంబర్ 26 బజార్ హత్నూర్ మండలంలోని వర్తమన్నూర్ గ్రామంలో అంగన్ వాడి భవనమ్,సీసీ రోడ్డుల నిర్మాణానికి మంగళవారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అంగన్వాడీ భవనంకు రూపాయలు 12లక్షలు, సీసీ రోడ్డుకు రూపాయలు 3లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన అతిథి ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం



అధికారులు గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎల్లప్పుడూ మీ అందరికి అండగా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు, ఉపాధి హామీ కూలీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## తుడుం దెబ్బ వ్యవస్థాపకునికి ఘన నివాళి

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి,నవంబర్ 26 బజార్ హత్నూర్, మండల కేంద్రంలో,తుడుం దెబ్బ (ఆదివాసుల హక్కుల పోరాట సమితి ని )స్థాపకుడైన ఉయిక సంజీవ్ గత ఆదివారం రోజు మరణం చెందారు. ఆయన మరణం ఆదివాసులకు తీరని లోటు. ఆ నాయకునికి మంగళవారం బజార్ హత్నూర్ మండలంలోని ఆదివాసీ నాయకులు కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన సేవలు గుర్తుచేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉయిక సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి,జల్కె పాండురంగ్,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నైతం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది సంతోష్, బోథ్ డివిజన్ ఉపాధ్యక్షులు తొడసం ఇస్తారీ, బజార్ హత్నూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ వడ్డీ ఉత్తం,మరియు నాయకులు సిడం గంగాధర్, మహిళ నాయకురాల్లు జల్కె పుష్ప,శాంతబాయి, వందన, సునీత పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మార్కండేయ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

### -ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్,నవంబర్ 26(ప్రజా జ్యోతి): మార్కండేయ లిఫ్ట్ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ





రాజేశ్ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మంగళవారం బిజినపల్లి మండల పరిధిలోని మార్కండేయ లిఫ్ట్ ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మంగళవారం పరిశీలించారు.అనంతరం ప్రాజెక్టు కాంట్రాక్టర్ తో పనులు నిర్వహిస్తున్న వివరాలను అడిగి తెలుసు కున్నారు.ప్రాజెక్టు పనులను నాణ్యతతో చేపట్టి డిసెంబర్ 15 వరకు ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

## అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్,నవంబర్ 26(ప్రజాజ్యోతి): నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తిమ్మాజీపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో





మంగళవారం నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను,పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలల లో,అంగన్వాడీ కేంద్రాలలో,గ్రామం లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## గుప్త నిధుల కోసం విగ్రహం ధ్వంసం

### -దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలి

నాగర్ కర్నూల్, నవంబర్ 26(ప్రజా జ్యోతి): గుప్త నిధుల కోసం పురాతన విగ్రహం ధ్వంసం చేసిన సంఘటన నాగర్ కర్నూల్





జిల్లా కోడేరు మండలం లో మంగళవారం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని పురాతన దేవాలయంలో వినాయక విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు కంప్రెసర్ల ద్వారా ధ్వంసం చేసి గుప్త నిధుల కోసం పురాతన విగ్రహాన్ని ధ్వంసం చేసారన గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గుప్తనిధుల కోసం విగ్రహాలను ధ్వంసం చేయడం సరికాదని దుండగులను వెంటనే గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులకు తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను సేకరించి దుండగులను త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

# మక్తల్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా 167 జాతీయ రహదారిపై అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ వారి ఆధ్వర్యంలో 72వ రాజ్యంగ దినోత్సవ కార్యక్రమాన్ని రాజ్యాంగ పీఠిక ప్రతులను చేతబట్టి ప్రదర్శించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రజలందరికీ న్యాయం,సమానత్వం,సౌభ్రాతృత్వం అందాలని,సామాజికంగా ఆర్థికంగా సమానంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తన అనారోగ్య పరిస్థితిని లెక్క చేయకుండా అహోరాత్రులు శ్రమించి రాజ్యాంగాన్ని డ్రాఫ్ట్ చేశారని అంతే కాకుండా దేశ ప్రజలందికీ సమాన అవకాశాలు ఉండాలని కోరారు అని చెప్పడం జరిగింది. సహాయ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని మతోన్మాదులు భారత రాజ్యాంగ రచనలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి కష్టాన్ని హేళన చేసే విధంగా భారత రాజ్యాంగం డాక్టర్ అంబేద్కర్ మాత్రమే రాయలేదు రాజ్యాంగ సభలోని 299 మంది రాశారని అబద్ధాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కార్మికులకు ఎన్ని గంటలు పని గురించి అయితేనేమీ, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సెలవుల గురించి అయితేనేమి దేశంలోనే మైనార్టీ వర్గాల రక్షణ కొరకు రాజ్యాంగంలో ఆర్టికల్స్ ని



పొందుపరిచిన మహానీయుడు అందరివాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని , అందుకే భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో మహోన్నతమైనదిగా కీర్తింపబడుతుందని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బండారి,కెవిన్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,బెడ్ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నారాయణ,కెవిన్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,పుడమి ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దింటి మల్లేష్,అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ సహాయ కార్యదర్శి రవికుమార్,కోశాధికారి త్రిమూర్తి, కార్యవర్గ సభ్యులు కర్రేమ్ ఆంజనేయులు,అంబేద్కర్ యువజన సంఘం క్రీయశిలక సభ్యులు శ్రీహరి మరియు జ్యోతి, క్రియాశీలక సభ్యులు తేజవర్ధన్,అనిల్ కుమార్, తరుణ్,అక్షయ్, ఆనంద్,రాజేష్,మహేష్,కృష్ణ,క్రాంతి కుమార్,అజయ్ తదితులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఈ దేశానికి ఒక ఆధారంగా నిలిచాడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 26: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలోపదవ బెటాలియన్ లో కమాండెంట్ ఎన్ వి. సాంబయ్య ఆధ్వర్యంలో మంగళవారంరోజు భారత



రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు. కమాండెంట్ సాంబయ్య బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిస్తూ వారి సేవలను స్మరించుకోవడం జరిగింది. కమాండెంట్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగం సిద్ధించడానికి ముఖ్యకారకులైన బి.ఆర్. అంబేద్కర్ తన బాల్యం నుండి ఎన్నో కష్టాలు,అవమానాలను చవిచూశారు.అక్కడితోనే ఆగిపోకుండా నిరంతరం కష్టపడి దేశం గర్వించే విధంగా న్యాయవాద వృత్తిని చేపట్టి మనకు రాజ్యాంగాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు.ఈ మహనీయునికి నివాళులర్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడవడానికి భారత రాజ్యాంగమే ప్రధాన కారణమని దేశ ప్రజలు ఇంత స్వేచ్ఛగా కులమత బేధాలు లేకుండా అందరూ సమానంగా జీవించడానికి ముఖ్యమైన



ఆధారం మన బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగ గ్రంథమే దీనికి ముఖ్య కారణం అన్నారు. అంబేద్కర్ లేకపోతే ఈ దేశంలో మనమంతా కూడా అన్నగారిన వ్యక్తులముగా ఉండే వారం అంతేకాకుండా ఈ సమాజంలో ఎవరు కూడా స్వేచ్ఛగా జీవించేవారము కాదు కాబట్టి అంబేద్కర్ ఈ దేశానికి ఒక ఆధారం అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ లు కే సుబ్రహ్మణ్యం,శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రాజు,ఆర్ పి. సింగ్, వెంకటేశ్వర్లు.రమేష్ బాబు.ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తా

### పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సృజన

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)నవంబర్ 26: అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలంలో మంగళవారంరోజున ఎం.పీ.డీ.వోకార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సృజన ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన



అనంతరం సృజన మాట్లాడుతూ, గ్రామాలలో స్వయం ఉపాధి,మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ తెలిపారు.మరియు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు మరియు రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా జరపడం జరిగింది.ప్రతి గ్రామనికి రాజ్యాంగం పునాది వంటిది మన దేశ అభివృద్ధికి మూలాధారమని అన్నారు.ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని,ప్రతి గ్రామంలో గ్రామ సభలను నిర్వహించి గత ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన పనులను,పథకాలను సాధించిన విజయాలను గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది.గ్రామాలలో రైతులు,ప్రజల అభివృద్ధి కోసం ఏపని ఉపయోగకరమైన దాన్ని గుర్తించి,అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేస్తాయని తెలిపారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పని చేస్తామని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం వర్మీ కాంపోస్టు గుంటలు, అజోలా గుంటలు,పొలం బాటలు,పశువుల కొట్టాలు,ఇంకుడు గుంటలు వంటి అనేక ఉపయోగకరమైన అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే రోజులలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే



పరిస్థితిని తగ్గించి, గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పశువుల కొట్టం ప్రారంభించి తరువాత ఎం.పి.డి.ఓ కార్యాలయ ఆవరణంలో వర్మీ కాంపోస్టు గుంటను ప్రారంభించారు.వన మహోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, డి.పి.ఓ శ్యామ్ సుందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎం.పి.డి.ఓ అజర్ మొహిముద్దీన్, పంచాయతీరాజ్ ఈ.ఈ దామోదర్ రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ

గద్వాల నవంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం 26 తేదీని పురస్కరించుకొని విద్యార్థులచే భారత రాజ్యాంగ పీఠిక పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణ మాట్లాడుతూ,1949 నవంబర్ 26న భారత రాష్ట్రపతిచే రాజ్యాంగం ఆమోదం పొందిన తేదీని రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలియజేశారు.అదేవిధంగా రాజ్యాంగం లోని పీఠికలోని ఉన్న పలు అంశాలపై భారత



ప్రజలందరూ కట్టుబడి ఉండాలని ఈ దేశ లౌకిక,సౌమ్యవాద, సౌభ్రాతృత్వం,దేశ సమానతను కాపాడడంలో మనమందరం పాలుపంచుకోవాలని ఈ రాజ్యాంగాన్ని మనకు మనమే సమర్పించుకుంటున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు కూడా రాజ్యాంగం సూచించిన పలు అంశాలను పాటిస్తూ దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులు గౌడ్,భాగ్యలక్ష్మి అధ్యాపకులు నరసింహులు, దేవసేనారెడ్డి,తిమోతి,శ్రీనాథ్, కమలహాసన్,జయరాం,ఇఫ్తికర్, అధ్యాపకతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, నవంబర్ 26(ప్రజాజ్యోతి): నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల పరిధిలోని అల్లీపూర్





గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మంగళవారం శకుస్థాపన చేసి అనంతరం ఐమాక్స్ లైట్లు, సిసి రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈ నెల 30వ తేదీన పాలమూరు జిల్లాలో జరిగే మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని, రుణమాఫీ,రైతుబంధు,రైతు బీమా,పింఛన్లపై ప్రకరణ చేస్తారని అన్నారు.

## పాలెం వెంకన్న ఆలయం లో వైభవంగా కోటి దీపోత్సవం

నాగర్ కర్నూల్, నవంబర్ 26(ప్రజా జ్యోతి): బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలవేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలోని సోమవారం రాత్రి





అంగరంగ వైభవంగా కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించిన్నట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి సి.హెచ్. రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు.క్రోధి నామ సంవత్సరం కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేషంగా సామూహిక రుద్రాభిషేకాలు,అర్చనలు, వ్రతాలు ప్రత్యేకంగా నిర్వహించి,కోటి వత్తులతో కార్తీక కోటి దీపోత్సవం సామూహికంగా నిర్వహించడం జరిగిందని,కట్టా రవికుమార్ గారి చే కోటి దీపోత్సవ విశిష్టత ప్రవచనం భక్తులను ఎంతో ఆకట్టుకుందని అన్నారు.అనంతరం స్వామి వారికి నివేదించిన నైవేద్యం తీర్థప్రసాదాలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి

* జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద
* కేంద్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల
* భారత దేశం యొక్క అత్యంత విశిష్టత మన రాజ్యాంగమని కొనియాడిని జిల్లా కలెక్టర్



**వరంగల్ తూర్పు 26 నవంబర్ 2024 ప్రజాజ్యోతి** భావిభారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకోవడంతో పాటుగా పాటిస్తూ ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి పెరుగుతుందని ఆమె కొనియాడారు. కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో నేడు ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. వ్యాసరచన, వక్తృత్వ వికాస సహా వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. . ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని పేర్కొన్న కలెక్టర్ రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా సైతం చేయాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకత అని పేర్కొంటూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కుంటున్న సమస్యలను దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. విద్యార్థులు రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, ఆదేశిక సూత్రాలు హక్కులు విధుల గురించి చదవడంతో పాటుగా ఆచరించడంపై సైతం దృష్టి సారించాలని సూచించారు. పౌరులుగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రశ్నించే అవకాశం ఈమేరకు ముందుండాలని తెలిపారు. ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు విద్యార్థులలో రాజ్యాంగం పట్ల మరింత గౌరవభావం పెంపొందించేందుకు దోహదపడ్డారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో బూత్ వద్ద విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫోటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు.కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అవడాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు వేడుకలు నిర్వహిస్తున్నదని తెలియజేశారు. 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పేర్కొంటూ, రాజ్యాంగ రచనలో డా. బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. రాజ్యాంగ పీఠిక ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం తెలుసుకోవచ్చునని వివరించారు. రెండు రోజుల పాటూ కొనసాగే ఈ ఎగ్జిబిషన్‌ను వీక్షించాలని ఆయన కోరారు. ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్రంలో 106 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని పేర్కొన్నారు. రాజ్యం పదిలంగా ఉంది అంటే అందుకు కారణం సామాన్య జనం అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికచే భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శింపచేశారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికలోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులనై కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్‌లో బొడ్రాయి పంచమ వార్షికోత్సవం



**వరంగల్ తూర్పు నవంబర్ 26 ప్రజాజ్యోతి:** గ్రామ దేవతలను దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ పడమర కోటలో శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి, శ్రీలక్ష్మి సమేత నాభిశీల బొడ్రాయి పంచమ వార్షికోత్సవం సందర్భంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సకల సుఖసంతోషాలతో, సుభిక్షాలతో ఉండాలని గ్రామ దేవతలను కోరుకున్న వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ అధ్యక్షులు ఇనుముల మల్లేశం, ప్రధాన కార్యదర్శి తోటకూరి నరసయ్య, కోశాధికారి గజ్జెల శ్యామ్, కార్యనిర్వహక అధ్యక్షులు పుప్పాల రాజేందర్, ఇనుముల అరుణ్ గార్ల తో పాటు బిజెపి 38వ డివిజన్ అధ్యక్షులు అంకాల జనార్ధన్, సీనియర్ నాయకులు ఇనుముల రాజు, రేపల్లె స్వర్ణజ, తోటకూరి రాజేశ్వరి, బోళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కులగలన సర్వే ఆన్లైన్ కార్యక్రమంలో నిమగ్నమైన అధికారులు



**వర్ధన్నపేట నవంబర్ 26 (ప్రజా జ్యోతి ):** మండల పరిషత్ కార్యాలయంలో కులగలన సర్వే ఆన్లైన్ నమోదు యుద్ధ ప్రాతిపదికన జరుగుతుంది. ఆన్లైన్ కార్యక్రమంలో నిమగ్నమైన అధికారులు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బిసి కులగలన సర్వే ఆన్లైన్ కార్యక్రమంలో నిమగ్నమైన అధికార బృందం. సర్వే ఆన్లైన్ త్వరితగతన పూర్తి చేయాలని పై అధికారుల ఆదేశానుసారం ఆన్లైన్ కార్యక్రమం వేగవంతం చేసినట్టు మండల ప్రజా పరిషత్ అధికారులు తెలిపారు...

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మహాముత్తారం,నవంబర్ 26. ప్రజాజ్యోతి:** భారత రాజ్యాంగం పవిత్రమైనదని ప్రతి ఒక్కరు రాజ్యాంగ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని ములుగుపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు కామిడి సతీశ్ రెడ్డి ప్రతిజ్ఞ చదివి వినిపించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ప్రజాస్వామ్య మనుగడకు వెన్నముఖ రాజ్యాంగం అని తెలిపారు. రాజ్యాంగంలో ఎన్నో సవరణలు జరిగాయని ప్రతి ఒక్కరూ దేశ సమగ్రత ఐక్యత కు పాటు పడాలని సూచించారు. దేశ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి మనదేశాన్ని కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత ఉందని గుర్తు చేశారు. అన్ని మతాల వర్గాల కులాల పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం అని భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన ఆవశ్యకత విద్యార్థులదే అన్నారు. భారత రాజ్యాంగం భగవద్గీత బైబిల్ కురాన్లతో సమానమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్,సకారం నాయక్,కామిడి సతీష్ రెడ్డి,చంద్ర కల ,పి.యాదగిరి, జి.సుధాకర్ రెడ్డి, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

* పూలమాల వేసి నివాళులు అర్పించిన తహసీల్దార్ శ్రీనివాస్.



**రాయపర్తి,నవంబర్26,ప్రజాజ్యోతి.** మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు మండల తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఐత రాజు లు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాచర్ల పరమేశ్వర్, గారె సందీప్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్, పిరని ప్రవీణ్, రాము, ప్రశాంత్, మధు,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



- అంబేద్కర్ విగ్రహానికి పూల మాలల వేసిన జెఏసి నాయకులు
- 5,6 షెడ్యూల్స్ పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్

**వెంకటాపురం,నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికీ 75 వసంతాలు అయినప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు.మినీ రాజ్యాంగం అయిన ఐదో షెడ్యూల్డ్ పాలకుల నయవంచక విధానాల కారణంగా అమలుకు నోసుకోవడం లేదని ఆదివాసీ జేఏసి పేర్కొంది.మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివాసి జేఏసీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విశ్రాంతి భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసీ జేఏసి నాయకులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగాన్ని1949 నవంబర్ 26న అమోందించినట్టు ఆదివాసీ జేఏసి నాయకులు తెలిపారు.భారత రాజ్యాంగాన్ని పాఠశాల స్థాయి నుండే పౌరులకు భోదించాలని పాలకులను కోరారు.ఈ దేశంలో రాజ్యాంగ పుట్టుకే ఒక సవాలు అన్నారు.ఈ దేశంలోని మనువాదులను ఎదిరించి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బలమైన రాజ్యాంగాన్ని రూపొందించి నట్లు తెలిపారు.ఈ దేశాన్ని శతాబ్దాలుగా పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలైన బాల్య వివాహాలు, సతీసహగమనం, వెట్టి చాకిరి, సంఘ బహిష్కరణ, జోగినివ్యవస్థ,కుల వ్యవస్థ,అంటరాని తనం,బాల కార్మిక వ్యవస్థలను భారత రాజ్యాంగం అంత మొందించిందని పేర్కొన్నారు.భారత రాజ్యాంగంలోని ఐదు,ఆరు షెడ్యూల్స్ రూపొందించుటకు రాజ్యాంగ కమిటీ సభ్యులు అయిన డాక్టర్ జై పాలుసింగ్ ముండా కూడా ఒక ప్రధాన కారణం అన్నారు.భారత రాజ్యాంగంలోనే మరో మినీ రాజ్యాంగంగా చెప్పబడుతున్న ఐదో షెడ్యూల్ గిరిజన ప్రజా ప్రతినిధుల లోపభూయిష్ట విధానాల వల్ల అమలుకు నోచుకోవడం లేదని దుయ్య బట్టారు.గిరిజన ఎమ్మెల్యేలు రాజకీయ పార్టీలకు ఊడిగం చేస్తున్నారు అని మండిపడ్డారు.గిరిజన భూములు అన్య క్రాంతం అవుతున్న,వలసలు పెరిగి గిరిజన సంపద కొల్ల గోడుతున్నా ఎందుకు నోరుమేదపడం లేదని నిలదీశారు.గిరిజన సలహా మండలి ఏర్పాటు ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాదానం చెప్పాలని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేసాయి.దేశంలోని పదికోట్ల ఆదివాసీల అస్థిత్వం అభివృద్ధి బలిపీఠం పైన వేలాడు తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో నేటికీ బడి,రోడ్లులేని గ్రామాలు అనేకం ఉన్నాయన్నారు.వైద్యం,విద్య,ఉపాధి అవకాశాలు లేక పేద ప్రజలు దుర్భారమైన జీవితం గడుపుతున్నట్లు తెలిపారు.నేడు భారత రాజ్యాంగం పెనుసవాళ్లు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్పతనం గురించి ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక.శంకర్, గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం.సాయి,ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స. నర్సింహామూర్తి,తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి సిద్దబోయిన. సర్వేష్, జీఎస్పీ జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రతాప్, మహేష్, గోపినాథ్, ఉయిక గోపి, విజయ్, ఇర్ప రాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 29న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్

* కేసీఆర్ సచ్చుడో..తెలంగాణ వచ్చుడో
* 2009 నవంబర్ 29 రాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అది
* కేసీఆర్ వెంటే నిలబడిన 3.5 కోట్ల మంది
* సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి



**మొగుళ్లపల్లి నవంబర్ 26 ప్రజాజ్యోతి:** ఉద్యమ నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో ఈ నెల 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు 33 జిల్లా కేంద్రాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో దీక్షా దివాస్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణపై కేసీఆర్ చెరగని ముద్రవేశారని, మళ్లీ ఆనాటి ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ, నాడు తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని స్మరించుకుంటూ, ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేలా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ దుర్మార్గ కాంగ్రెస్ పార్టీ, బీజేపీకి బుద్ధి చెప్పేందుకు కదం తొక్కుతామని హెచ్చరించారు. ఈనెల 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

**కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ తెచ్చుడో నినాదంతో దీక్ష**

అరవై ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ గులాబీ జెండాను ఎగురవేశారని చదువు అన్నారెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ నాడు చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అని గుర్తు చేశారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమని తెలిపారు. ఆనాడు కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ తెచ్చుడో అని తెగువ చూపిన నాయకుడికి 3.5 కోట్ల మంది తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో అండగా నిలబడ్డారని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి, కులాలకు, మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివాస్' అని అన్నారెడ్డి అన్నారు.

**రెండు జాతీయ పార్టీల మెడలు వంచుతాం**

తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడిపై ఉన్నదని చదువు అన్నారెడ్డి పిలుపునిచ్చారు. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రమైందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ ఇప్పుడవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. అవే నిర్బంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భరమైన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అందుకే దీక్షా దివాస్ నుంచి స్ఫూర్తి పొంది..కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి 4 కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో పోరాడుదామని చెప్పారు. ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని, ఆనాటి పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. దాని కోసం ప్రజలంతా కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన సందర్భం వచ్చింది అని అన్నారెడ్డి అన్నారు.

## జనగామ పట్టణంలో ఐఎస్ఐ అనుమతిలేని వాటర్ ప్లాంట్లనును సీజ్ చేయాలి

* మున్సిపల్ కమిషనర్ చైర్మన్ వాటర్ ప్లాంట్ల పైన నిర్లక్ష్యం
* వీడి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి
* సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్




**జనగామ టౌన్ నవంబర్ 26(ప్రజాజ్యోతి ):-** జనగామ పట్టణంలో ఐ ఎస్ ఐ అనుమతి లేని వాటర్ ప్లాంట్ ను సీజ్ చేయలేని మున్సిపల్ కమిషనర్ చైర్మన్ పాలకవర్గం నిర్లక్ష్యం వీడి వాటర్ ప్లాంట్లను సీజ్ చేసి జనగామ పట్టణంలో మంచినీటిని అందించాలని జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు జనగామ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం శాఖ కార్యదర్శిల సమావేశం జరిగింది ఈ సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు కల్యాణము లింగం అధ్యక్షత వహించగా సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలో ఐఎస్ఐ మార్కులేని వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల ములుసుకోస్తున్న చూస్తూ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం అదుపు చేయడంలో ఆంతర్మేమిటి అని వారు ప్రశ్నించారు ? చీతకోడూర్ డ్యాం దగ్గర కోట్ల రూపాయలు పెట్టి మున్సిపల్ వాటర్ ఫిల్టర్ బెడ్ ను ఏర్పాటుచేసి ప్రతినెల చీటకోడూర్ డ్యాం దగ్గర ఫిల్టర్ బెడ్ ను ఏర్పాటు చేసి లక్షల రూపాయలు ఖర్చు పెడుతూ ప్రజలకు మంచి నీటిని అందించకపోవడంలో మున్సిపల్ పాలకవర్గం వైఫల్యం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు గల్లి గల్లి లో ఐఎస్ఐ మార్కు లేకుండా వ్యాపారం కోసం నీళ్లను రసాయనల ద్వారా నోటికి రుచికరంగా తయారు చేసి వారు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ డబ్బులు దండుకుంటున్నారు అని అన్నారు అయినా కూడా మున్సిపల్ పాలకవర్గం నిమ్మకు నేరెత్తకుండా వాటర్ ప్లాంట్ల పైన చర్యలు తీసుకోకుండా ఉంటుంది ప్రజలు బొక్కలు అరుగుతు-మోకాళ్ల నొప్పులు ఉంటున్నాయి అని అంటున్నారు కాబట్టి తక్షణమే మున్సిపల్ చైర్మన్ కమిషనర్ శాంటేషన్ పాలకవర్గం పుట్టగొడుగుల్లా మొలుసుకు వచ్చిన వాటర్ ప్లాంట్ ను అదుపు చేసి స్వచ్ఛమైన మంచి నీరును అందించాలని వారు అన్నారు లేకపోతే ప్రజలందరినీ ఐక్యం చేసి మున్సిపల్ ముట్టడికి సిద్ధమైతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పగిడిపల్లి బాలమణి బండ సౌందర్య శాఖ కార్యదర్శిలు దామెర అబ్రహం లింకన్ కొమ్మలోని రాజు మాదాసి సుధాకర్ బాలస్వామి తిప్పారపు తులసి కొడిదాల అంజమ్మ రజియా నమలిపురి రమా పరిష లక్ష్మి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీటిసరఫరా బంద్

**దేశాయి పేట ఫిల్టర్ బెడ్ పరిధిలో మరమ్మత్తు పనుల నిర్వహణ**

**వరంగల్ తూర్పు 26 నవంబర్ 2024 ప్రజాజ్యోతి** వరంగల్ నగర పరిధి ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ (దేశాయి పేట) పరిధి లో నేడు ( బుధవారం) నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈ ఈ శ్రీరామోజు శ్రీనివాస్ నేడోక ప్రకటన లో తెలిపారు. ఫిల్టర్ బెడ్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మరమ్మతు పనులతో పాటు లీకేజీలు అరికట్టే పనులు కొనసాగుతున్నందున ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ (దేశాయి పేట) పరిధిలోని ప్రాంతాలలో గల ఆవాసాలకు ఒక రోజు (నేడు) నీటి సరఫరా ఉండదని నగర ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

## తెలంగాణ నియంతలా రేవంత్ రెడ్డి

* రైతులతో పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోడీనే తట్టుకోలేదు..నువ్వెంత రేవంత్
* ఢిల్లీకి 28 సార్లు వెళ్లినావు..28 రూపాయలు కూడా తేలే
* బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు



**మొగుళ్లపల్లి నవంబర్ 26ప్రజాజ్యోతి:** తెలంగాణకు నియంతలా రేవంత్ రెడ్డి మారాడని, రైతులతో పెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోడీనే తట్టుకోలేదని, ఈ నియంత రేవంత్ రెడ్డి ఎంత అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు ఘాటు విమర్శ లు చేశారు. మంగళవా రం ఆయన జయశంకర్ భూపా లపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సింది పోయి ఎలా ప్రతిపక్షాన్ని నీరుగార్చాలో..ఎలా బురద జల్లాలో.. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు ఎలా పెట్టాలో అని ఆలోచిస్తున్నారే తప్ప ప్రజ ల మేలుకోరే పనులు ఏమి చేయ డం లేదన్నారు. అసలు కొ డంగల్ నియోజకవర్గం లగచర్లలో జరిగినటువంటి సంఘట నలో అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అల్లుడికి ఉపయో గంగా ఉండే విధంగా ఫార్మా పేరుతో రైతుల భూములను తీసు కోవడం వల్ల గిరిజన రైతులు ఎదురు తిరగడం జరిగిందని, అలాగే గిరిజన రైతులు ఎన్ని ఆందో ళనలు చేపట్టిన ముఖ్య మంత్రి ఒక్కసారి కూడా వెళ్లి మాట్లాడక పోవడం సిగ్గుచేట న్నారు. తెలంగాణ నియంతలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తు న్నాడని, ఆనాడు రైతుల జోలికి వచ్చి ప్రధా నమంత్రి నల్ల చట్టాలను తీసుకువస్తే రైతుల నిరసనను తట్టు కోలేక తిరిగి నల్ల చట్టాలను వెనుకకు తీసుకున్నాడని, మరల రేవంత్ రెడ్డి కూడా రైతు జోలికి వస్తున్నాడని, అదే బుద్ధి మీకు మళ్లీ రైతులు చెప్తారన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి 28 సార్లు వెళ్లా డని కనీసం 28 రూపాయలు కూడా తేలేదని, ప్రతిసారి ఢిల్లీకి వెళ్లి కాల యాపన చేస్తున్నడే తప్ప..ప్రజలకు మేలు కలిగే ఏ విషయాల్లోనూ ముందుకు వెళ్లడం లేదన్నారు. ఇవాళ లగచ ర్లలో జరిగింది రేపు రాష్ట్రంలో ఎక్కడైనా జరగొచ్చని, లగచర్లలో 9 నెలలుగా దళిత, గిరిజన రైతులు ఆందోళన చేస్తుంటే ము ఖ్యమంత్రి ఏం చేస్తున్నాడని, కనీసం వాళ్ళతో మాట్లాడేందుకు కూడా ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. రైతులకు సహాయం ఇవ్వని రేవంత్ ఢిల్లీకి మాత్రం క్యూ కడుతున్నాడని, సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలోనే తిరుగుబాటును ఎదుర్కొంటున్నాడని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని, అక్కడికి వెళ్లి ఏదో చేస్తామని చెబితే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసి చూపించాలని, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై కేసులు పెట్టి వారిని భయభ్రాంతులకు గురి చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన అన్నారు.

# దేశ సమగ్రత కు కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ

- జిల్లా కలెక్టరేట్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- పాల్గొన్న విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కలెక్టర్ త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావే మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు.






ఈ సందర్భంగా ఆమె రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని, దేశ సమగ్రత కు కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు. కాగా మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి, సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్, వెంకటేష్, జోష్నా రెడ్డి,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న విద్యావేత్తలు, మేధావులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు ఈ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

## ప్రజలందరూ రాజ్యాంగ ఫలాలు అందుకోవాలి

- ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- సీఐ మన్మధ కుమార్

చౌటుప్పల్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి ):
భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబే ద్కర్



అని చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వలిగొండ రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.చౌటుప్పల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ రాజ్యాంగ ఫలాలను అందుకొవాలన్నారు.
ఈ కార్యక్రమం లో కొరగోని లింగస్వామి, బోదుల నర్సింహా, బోదుల బిక్షపతి, ఆరుట్ల యాదయ్య, ఆరుట్ల లింగస్వామి, బోయ లింగస్వామి ఆరుట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 15లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు శంకుస్థాపన

-ఎన్ని మొక్కలు నాటారు..
-ఎన్ని మొక్కలు బ్రతికాయి..

నాంపల్లి,నవంబర్,26(ప్రజా జ్యోతి):
నాంపల్లి పట్టణంలోని గుర్రంపోడు రోడ్డు నుండి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వరకు రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు మంగళవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి శంకుస్థాపన ప్రారంభించారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా నాంపల్లి గ్రామ పంచాయతీ భవన ఆవరణలో నర్సరీని ప్రారంభించారు.ఈ



సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారు. నాటిన మొక్కలలో ఎన్ని బ్రతికాయని ఉపాధి హామీ అధికారులను ఆరా తీశారు. దీంతో నాంపల్లి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి 1600 మొక్కలు నాటామని అధికారులు తెలిపారు.అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెళ్లారు.

# ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- మిల్లర్లు, దళారులు అక్రమాలకు పాల్పడితే కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- ఈనెల 30 వరకు సన్న ధాన్యానికి మొత్తం బోనస్ చెల్లించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి మంత్రులు, ఇన్చార్జి మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ప్రత్యేక అధికారులతో కోరారు. వానకాలం ధాన్యం సేకరణ పై మంగళవారం అయన న్యూఢిల్లీ నుండి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం సేకరణకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నదని, ధాన్యం సేకరణలో భాగంగా అకాల వర్షాల వల్ల రైతుల ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలును సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నిర్దేశించిన సమయంలో ధాన్యాన్ని సేకరించడం తోపాటు, కొనుగోలుకు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనడం, రైతులకు బోనస్ చెల్లించడం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలన్నారు. సన్న, దొడ్డు ధాన్యాలను గుర్తించడంలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఈ విషయంలో స్పష్టత ఉండాలని, ఈ బాధ్యతను ఆయా కేంద్రాల వారిగా అధికారులకు ఇన్చార్జి బాధ్యత అప్పగించాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఎక్కడైనా మిల్లర్లు, లేదా దళారీలు అక్రమణలు ఇచ్చినట్లయితే అవసరమైతే జిల్లా కలెక్టర్లు



కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ఈనెల 30 లోపు సన్నధాన్యానికి చెల్లించే బోనస్ మొత్తాన్ని చెల్లించాలని, అలాగే కొన్ని జిల్లాల్లో గన్ని బ్యాగులపై వస్తున్న సమస్య పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక రిపోర్ట్ తయారుచేసి సమస్యను వెంటనే తీర్చాలన్నారు. ఇన్చార్జి మినిస్టర్లు, జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల, వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసి ధాన్యం కొనుగోలు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ధాన్యం సేకరణ పై రిపోర్ట్ లు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు జనవరి నుండి ఫైన్ రైస్ ఇవ్వాలని నిర్ణయించిందని అందుకు 36 లక్షల మెట్రిక్ టన్నుల రైస్ అవసరమని ఇదివరకే గుర్తించడం జరిగిందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్లు 36 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ పై దృష్టి సారించాలన్నారు. ఈనెల 30న మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ నాటికి ధాన్యం కొన్న రైతులకు పూర్తిగా చెల్లింపులు చేయడం, సన్నధాన్యానికి ఒక రూపాయి కూడా బాకీ లేకుండా బోనస్ చెల్లించడం వంటివి పూర్తి చేయాలని, ఆ వేడుకల్లో ఈ విషయాన్ని గొప్పగా ప్రస్తావించేలా జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ధాన్యం సేకరణ పై సమీక్షించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వాన కాలం ధాన్యం సేకరణకై చేపట్టిన ప్రత్యేక చొరవ, సన్నధాన్యానికి ఇస్తున్న బోనస్, తదితర వివరాలను విస్తృతంగా ప్రజలకు మాధ్యమాల ద్వారా తెలియజేసే ఏర్పాటు చేయాలని సమాచార శాఖ మంత్రిని ఆయన కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పౌరసరఫరాల శాఖ



మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ డిఎస్ చౌహన్, తదితరులు పలు సూచనలను చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# డీఈఓ బిక్షపతి పై కేసు ఎందుకు నమోదు చేయరు

**న్యాయం కోసం పోరాడుతుంటే నాపై కేసు ఎలా నమోదు చేస్తారు ?**
**కలెక్టర్, అడిషనల్ ఎస్పీలకు ఫిర్యాదు చేసిన డిఇఓ బిక్షపతి మొదటి భార్య మాధవి**
**త్వరలో మహిళ కమిషన్, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తానని వెల్లడి**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

తనను పెళ్లి చేసుకుని విడాకులు ఇవ్వకుండానే రెండో పెళ్లి చేసుకుని ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిన డీఈవో బిక్షపతి పై పోలీసులు కేసు నమోదు చేయాలని డిఇఓ బిక్షపతి మొదటి భార్య మాధవి డిమాండ్ చేశారు. తనను మోసం చేసిన బిక్షపతి పై కేసు నమోదు చేయాలని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఈనెల 21న ఫిర్యాదు చేసినా ఆయనపై కేసు నమోదు చేయకుండా ఫిర్యాదు చేసిన నాపై న్యూసెన్స్ కేసును ఎలా నమోదు చేస్తారని ఆమె ప్రశ్నించారు. బిక్షపతి పై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఎస్సై పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మాధవి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ని కలిసి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా డిఈఓ బిక్షపతి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె ఫిర్యాదు చేశారు. 14 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న బిక్షపతి తనను మోసం చేసి వేరే మహిళను వివాహం చేసుకున్నారని ఆమె ఆరోపించారు. విడాకుల కేసు కోర్టులో పెండింగ్లో ఉండగానే అతను మరో వివాహం చేసుకోవడం చట్టరీత్యా నేరం కాదా అని ఆమె ప్రశ్నించారు. బిక్షపతి రాజకీయ అండదండలతో తనపై తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిక్షపతి పై కేసు నమోదు చేసి తనకు న్యాయం చేసేంతవరకు పోరాటం చేస్తానని హెచ్చరించారు. త్వరలో మహిళా కమిషన్, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. మహిళా సంఘాలు, తనకు అండగా నిలబడే వారితో కలిసి మహిళ కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తనకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

# డియర్ ఫ్రెండ్స్...

జిల్లాలోని ఏ మండలం నుండి కూడా డిపార్ట్మెంటల్ స్టోరీలు.. నార్మల్ స్టోరీలు కూడా రావడం లేదు.. అసలు స్పాట్లు కూడా రావడం లేదు. రిపోర్టర్లు ఉన్నారా లేరా అనేది కూడా తెలియదు. ఇకనుండి మాత్రం ప్రతి రిపోర్టర్ స్పాట్లు రాస్తూ వారానికి మూడు డిపార్ట్మెంటల్ స్టోరీలు రాయాలి.. ఒకటి రెండు మండలాల నుంచి తప్ప ఎక్కడినుండి కూడా వార్తలు రావడం లేదు. ఎక్కువగా కనిపించిన డేటు లైన్ లే కనిపిస్తున్నాయి తప్ప.. మిగితా డేట్ లైన్లు కనిపించడం లేదు. వార్తలు రావడం లేదు.. స్టోరీలు అసలే లేవు.. ఇకనుండి మాత్రం విధిగా వారానికి మూడు స్టోరీలు.. ప్రతిరోజు జరిగే కార్యక్రమాలు, రాయాల్సిందే.. ఇందులో ఎవరికి మినహాయింపు లేదు. అదేవిధంగా తప్పులు లేకుండా రాయగలరు.. దీంతో డిస్క్ వారికి సహకరించినట్లు అవుతుంది.. ఇది ప్రతి ఒక్క రిపోర్టరు గమనించగలరు.

# వైద్య, విద్యకు, సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట

**ఇప్పటివరకు కోటి 80 లక్షల నిధుల చెక్కులు అందజేత**
**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్**

తుంగతుర్తి, నవంబర్ 26,(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని తుంగతుర్తి




ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం తిరుమలగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 21 మంది లబ్దిదారులకు రూ.9 లక్షల 11 వేల 500 ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే సామెల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%%% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. నేను ఎమ్మెల్యే అయిన దగ్గర నుండి ఇప్పటివరకు దాదాపు రూ.కోటి 80 లక్షల వరకు నిధులు విడుదల కావడంతో పాటు 5000 మందికి ఎల్ఓసి ఇవ్వడం జరిగిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫండ్ విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, జిల్లా నాయకులు దాసరి శ్రీను,కొండ రాజు, కుంచాల ప్రవీణ్ రెడ్డి, కలకోట్ల మల్లేష్, రుద్ర రామచంద్రు, మాచర్ల అనిల్,సగ్గం నరసయ్య, గుండగాని మహేందర్, మంగళపల్లి నాగరాజు, మిరియాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

యాదాద్రి భువనగిరి,
నవంబర్ 26 (ప్రజాజ్యోతి)

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమక్షంలో జిల్లా అధికారులు, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేశారు. 'భారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ, న్యాయమును, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన - వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను, అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని' ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టరేట్ వీరారెడ్డి ఏ.ఓ



జగన్మోహన్ ప్రసాద్ , వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నల్లగొండ వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

- చైతన్య స్కూల్ లో విద్యార్థులతో అవగాహన
- సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దు
- సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలి

నల్గొండ నవంబర్ 26 (ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్లగొండ డి.ఎస్.పి కె శివరాం రెడ్డి సూచనల మేరకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ చైతన్య స్కూల్ లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.
కార్యక్రమంలో భాగంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించేందుకు కృషి చేయాలని సూచిస్తూ డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, జాగ్రత్తగా ఉంటూ చెడు సావాసాలు చేయకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకుంటూ,లైఫ్ లో సక్సెస్ కావాలని సూచించారు.అలాగే సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని, విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు బ్యాంక్ ఖాతా,



ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. అలాగే ఎవరైనా కాలనీలో ఇంటి చుట్టుపక్కల స్కూల్ వాతావరణంలో ఆడపిల్లల్ని ఇబ్బంది పెడుతున్నట్లయితే వెంటనే వందకి గాని షీ టీం గాని తెలియజేయాలని తెలియజేసిన వారి వివరాలను రహస్యంగా ఉంచుతారని చెప్పడం జరిగింది.డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్



చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని అలా చేయడం వల్ల జరిగే నష్టాలను వివరించారు.కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శోభన్ ఎస్ఐ వెంకటయ్య పోలీస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, ఇర్ఫాన్, శ్రీను అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొప్పదైన భారత రాజ్యాంగం వలనే ప్రజాస్వామ్య పరిరక్షణ

మిర్యాలగూడ, నవంబర్ 26,( ప్రజాజ్యోతి ):
భారతదేశంలో గొప్పదైన రాజ్యాంగం వలనే ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుందని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళవారం పట్టణంలోని వై జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్ మాట్లాడుతూ భారత పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల పరిరక్షణ, సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అంటే అది రాజ్యాంగం యొక్క గొప్పతనం అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన భారత రాజ్యాంగం జాతి సమైక్యతను, అఖండ భారతంలో సౌభ్రాతృత్వాన్ని కాపాడటంలో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉబ్బపల్లి భాస్కర్, దైద కిరణ్, ఆకారపు రాములు, దైద గోపి, నాగయ్య, అవిరేండ్ల సందీప్ కుమార్, వట్టెపు సుధీర్, కొత్తపల్లి సైదులు, దైద శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్‌గా ఎంపికైన వెన్నెలకు ఘన సత్కారం

**రాజంపేట, నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలో ఎల్లాపూర్ తాండ గ్రామానికి చెందిన సర్వం, సీతాబాయి దంపతుల కుమార్తె వెన్నెల పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షలో ప్రతిభను చాటుతూ ఎంపికై, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నెలను ఆమె నివాసంలో సందర్శించి శాలువాతో ఘనంగా సత్కరించారు. రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ, వెన్నెల కృషి ప్రతి యువతికి ఆదర్శం. ఆమె విజయంతో గ్రామం గర్వపడుతోంది, అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బన్సీలాల్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్‌టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

* అలరించిన ఒగ్గు కథ.... విజేతలకు బహుమతులు ప్రధానం
* రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలి అడిషనల్ కలెక్టర్ అంకిత్
* భారత రాజ్యాంగం చాలా గొప్పది
* జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి,నిజామాబాద్, నవంబర్ 26:** యువత రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిజామాబాద్ ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతితో కలసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... మన రాజ్యాంగం ప్రతీ పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలు రూపొందించిందన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని అనేక దేశాల్లో పర్యటించి రూపొందించిన రాజ్యాంగంలో కులమతాలకు అతీతంగా ప్రజలకు సమాన హక్కులను కల్పించారన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలోని ప్రతి పౌరుడికి కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, లింగ భేదాలు లేకుండా సమాన హక్కులు కల్పించబడ్డాయన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంతో పాటు తమ విధులను, బాధ్యతలను తెలుసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. మనందరం సంతోషంగా జీవిస్తున్నామంటే అది రాజ్యాంగ చలవే అన్నారు. భారత రాజ్యాంగం చాలా గొప్పది: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతిప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగం చాలా గొప్పదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి అన్నారు. అంబేద్కర్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులు ఎంతో శ్రమించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం వాటిల్లితే పౌరులు కోర్టుల ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. అందరూ స్వేచ్ఛగా జీవించగలుతున్నారంటే అది రాజ్యాంగం కల్పించిన వరమన్నారు.

### బహుమతులు ప్రధానం

జాతీయ దినోత్సవం వేడుకలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఒగ్గు కథ కళాకారులు రాజ్యాంగ గురించి బగ్గుకథ రూపంలో వివరించిండంతో చూపరులను ఏంతో ఆకట్టుకుంది.

### రాజ్యాంగ దినోత్సవం ర్యాలీ

రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి కంటేశ్వర్ వరకు అక్కడినుంచి పాలిటెక్నిక్ కాలేజ్ వరకు సిబిసి, మేరా యువభారత్, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీబీసీ ఎఫ్‌పిఓ బి ధర్మానాయక్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.నరేష్, తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రవీంద్రారెడ్డి, జిల్లా యువజన అధికారి ఎన్‌వైకె శైలి బెల్లాల్, ఆకాశవాణి ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, శరత్, గణిత శాస్త్ర అధ్యాపకుడు బి.రామచంద్ర, ఇంగ్లీష్ లెక్చరర్ రవి, ఏపిఏ రషిద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, **నవంబర్ 26** : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సమక్షంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ, న్యాయమును, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన - వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను, అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రతిజ్ఞ చేయడానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది ఖాసిం పై దాడి చేసినటువంటి దుండగులను శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ రోజు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సంఘటన పైన చర్చించి న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి అనంతరం కోర్టు చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా వద్దా మానవహారం చేసి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ నిజాంబాద్ నగరంలో ల్యాండ్ మాఫియా పెరిగిపోయిందని, శాంతి భద్రతలకు విఘాతం జరుగుతుంది అని, గుడగిరి రాజ్యం ఎలుతుంది అని దీనిని అరికట్టి శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. న్యాయవాది ఖాసిం పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు చేసే వరకు ఆందోళన కార్యక్రమాన్ని విరమించేది లేదని రాష్ట్ర వ్యాప్తంగా వ్యక్తం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు.ఆందోళనకు స్పందించిన అడిషనల్ డిసిపి బసవరెడ్డి జిల్లా కోర్టు వద్ద వచ్చి న్యాయవాదులతో మాట్లాడి దాడి కేసులో హత్య యత్నం సెక్షన్ ఆల్టరేషన్ చేసే కోర్టులో మేమో దాఖలు చేశామని అరెస్టుకు బృందాలను ఏర్పాటు చేశామని కచ్చితంగా అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మెంబర్ రాజేందర్ రెడ్డి, వసంతరావు, రాజు, సురేష్, పిల్లి శ్రీకాంత్, అయూబ్ ,పరుచూరి శ్రీధర్, భాస్కర్, పి వెంకటేష్,మాణిక్రాజ్ ఆశ నారాయణ రాజు, రవీందర్, విగ్నేష్, జైపాల్, జునేద్ ,ఇర్ఫాన్, జిషంత్, ఇంతియాజ్, ఖలీద్, కవిత రెడ్డి ,అంజలి,కావ్య,అఖిల, ప్రవీణ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.


# కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ



**రాజంపేట, నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి (ఎంఈఓ) పూర్ణచందరు, ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో పాఠశాల పరిసరాలను, విద్యార్థుల హాజరు మరియు తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఎం ఈ ఓ, విద్యార్థులను వ్యక్తిగతంగా ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు విద్య, భోజనాల గుణాత్మకతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) అపర్ణ, ఎంపీడీవో రఘురాం, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిని ,అధికారులు పాల్గొన్నారు.

# వివాహాల్లో ఆడంబరాలు

* నలిగిపోతున్న మధ్యతరగతి ప్రజలు
* ఫోటోగ్రాఫర్ కోసమే పెళ్లి అన్నట్టు వింత భంగిమల్లో ఫోజులు



**రాజంపేట, నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** వివాహ వేడుకల్లో అధిక ఖర్చులు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక ఒత్తిడిగా మారాయి. స్తోమతకు మించిన వ్యయాలు చేసి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆడంబరాలు, వివిధ కొత్త పోకడలతో వివాహాలను అత్యంత ఖరీదైన వేడుకలుగా మార్చుతున్నారు. వివాహ ప్రాంగణాల అలంకరణ, ప్రీ-వెడింగ్ ఫోటోషూట్లకు లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఆహారాలకు అనేక వంటకాలు, స్వీట్లు అందిస్తూ, అవి సగానికి పైగా వృథాగా పోతున్నాయి. డీజే మ్యూజిక్, ఆర్కెస్ట్రా, మితిమీరిన గిఫ్టుల పరంపర, మాంసాహార విందుల నిర్వహణకు వ్యయాలు విపరీతంగా పెరిగాయి. సాంప్రదాయాల వెర్రి మోజు: మంగళస్నానం, చిన్న పిల్లలను అలంకరించి కార్యక్రమాలు నిర్వహించడం విపరీతమైన ప్రదర్శనగా మారింది. వింత ఫోటోగ్రాఫీ పోజులతో, టీవీ స్క్రీన్‌లపై ప్రదర్శనలు కొత్త సంప్రదాయాలుగా చెలామణీ అవుతున్నాయి.పెద్దల ఆశీర్వాదాలను పక్కన పెట్టి, ఫోటోగ్రాఫర్ మాటలతో మంత్రాలు మర్చిపోయే స్థాయికి వెళ్తున్నారు. ఇలాంటి ఆడంబరాలకు వ్యయాలు సాధారణంగా పెళ్లి ఖర్చును 40% వరకు పెంచుతున్నాయి. పెళ్లి అనంతరం వడ్డీతో కూడిన అప్పుల వల్ల కుటుంబాలు మానసికంగా కృంగిపోతున్నాయి. వివాహాలను నిరాడంబరంగా జరిపే అవసరం: ఈ ఆడంబరాలు కుటుంబాలను ఆర్థికంగా ధ్వంసం చేస్తున్నాయి. అందుకే సాంప్రదాయాలను గౌరవిస్తూ, ఆధునిక పోకడలకు స్వస్తి చెప్పి వివాహాలను నిరాడంబరంగా జరిపే దిశగా ముందడుగు వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. వివాహాన్ని సంతోషకరమైన కుటుంబ వేడుకగా జరిపి, అనవసర ఖర్చులను తగ్గించాలి. ఆర్థికంగా బలపడినప్పుడే మన జీవితాలు సుఖంగా ఉంటాయి, అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.




## ఢిల్లీకి బయల్దేరిన ఏఐపీఎస్‌యూ నాయకులు


**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, యువజన, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 28న నిర్వహించ తలపెట్టిన ఛలో పార్లమెట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన ఏఐపీఎస్ యూ నాయకులు తరలివెళ్లారు. ఢిల్లీకి బయల్దేరిన వారిలో జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి బోడ అనిల్, నగర కార్యదర్శి సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ సింగ్ ఠాకూర్, ఆనంద్, శివ, రాజు, స్వామి తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన బోధన్ ఎమ్మెల్యే



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నవీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వసతుల వివరాలను ఎమ్మెల్యే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రహరీ నిర్మాణానికి, మోకన్పల్లి గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి, తడగాం గ్రామంలో మొరం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మౌలాలితండాలో జీపీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్కు స్థలం కబ్జాకు యత్నం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో పార్కు స్థలం కబ్జాకు గురవుతోంది. హనుమాన్ ఆలయం ఎదురుగా వ్యవసాయ భూమిలో గతంలోలే అవుట్ వెంచర్ డెవలప్ చేశారు. అయితే నిబంధనల ప్రకారం పార్కు కోసం పది శాతం స్థలాన్ని వెంచర్ నిర్వాహకులు వదిలేశారు. కాగా స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులు సదరు 10 శాతం స్థలాన్ని కబ్జా చేశారు. ఈ స్థలంలో నిర్మాణాలు చేపట్టారు. అయినా పట్టించుకునే అధికారులే కరువయ్యారు. ఈ విషయమై వెంచర్ యజమానులు తాజాగా జీపీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాకు గురైన స్థలాన్ని రక్షించాల్సిన అవసరం ఉంది.

## జాతీయస్థాయి ఫుట్ బాల్ టోర్నీకి ఎంపిక



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ప్రజ్ఞ జాతీయ స్థాయి ఫుట్ బాల్ టోర్నీకి ఎంపికైంది. ఇటీవల మెదక్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టోర్నీలో ఉత్తమ ప్రతిభకనబర్చిన ప్రజ్ఞ జాతీయస్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ ప్రసన్నకుమారి తెలిపారు. జమ్మూకాశ్మీర్ లో డిసెంబర్ 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న టోర్నీలో ప్రజ్ఞ పాల్గొననుందన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని యాజమాన్యంతోపాటు క్రీడాకారిణి పాఠశాల ప్రజ్ఞ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజ్ఞను, పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

**నాగిరెడ్డిపేట్,నవంబర్26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను,ఆదర్శ పాఠశాల వసతి గృహంను మంగళవారం మండల ప్రత్యేక అధికారి రత్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులతోపాటు పరిసరాలను,విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ వంటగది,స్టోర్ రూమ్,మరుగుదొడ్లను పరిశీలించారు.ఈ సందర్బంగా విద్యార్థినిలతో మాట్లాడుతూ. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సురక్షిత మంచి నీళ్ళు వస్తున్నాయా అని వారిని అడగ్గా వస్తున్నాయని బదులిచ్చారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు.మీరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థినులకు సూచించారు.ఈసందర్బంగా మాట్లాడుతూ కూరగాయలు, పప్పులు,బియ్యం శుభ్రంగా ఉంచాలని మన ఇంట్లో పిల్లలను ఎలాగైతే శ్రద్ధగా చూసుకుంటామో ఇక్కడ ఉన్న పిల్లలను కూడా మీ పిల్లలుగా భావించి అంతే జాగ్రత్తగా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,ఆర్ఐ మహమ్మద్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణకు ఎంతటి త్యాగానికైన సిద్ధం కావాలి

*** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపు**




**రాయపోల్ నవంబర్ 26 ప్రజా జ్యోతి** బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన భారత రాజ్యాంగ పరిరక్షణకు ఎంతటి త్యాగానికైన సిద్ధం కావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపు నిచ్చారు. 75 వ భారత రాజ్యాంగ దినొత్సవాన్ని పురస్కరించుకొని దళిత బహుజన ఫ్రంట్ చేపట్టిన భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారొద్యమాన్ని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తో కలిసి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారంనాడు అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రం లో అమరవీరుల స్థూపం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం లేక పోతే అణగారిన వర్గాల జీవితాలు ఎ చీకటొ మింగునొనని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అంబేద్కర్, భారత రాజ్యాంగం లేకపోతె అణగారిన వర్గాలు అంతమయ్యేటివన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకొవాల్సిన బాధ్యత మనందరి పై వుందన్నారు. డిబిఎఫ్ దళితుల హక్కుల పరిరక్షణకు ఎన్నో ఉద్యమాలు చెపట్టినది కొనియాడారు.డిబిఎఫ్ ప్రచారోద్యమానికి తన సంపూర్ణ మద్దతు ను ప్రకటించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ నవంబర్ 26 భారత రాజ్యాంగ 75 వ దినొత్సవం నుండి జనవరి 26 గణతంత్ర దినొత్సవం వరకు 60 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా డిబిఎఫ్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారొద్యమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రచారొద్యమం లో బాగంగా ప్రతి రోజు భారత రాజ్యాంగ పిఠిక ను ప్రతిజ్ఞ చేద్దామన్నారు. కుల గణన సామాజిక, ఆర్థిక రాజకీయ సర్వేలో మన కులాన్ని రాయించుకొవాలని, మన మెంత మందిమొ మనకంతా వాటాకై పొరాడి సామాజిక న్యాయాన్ని సాధించుకుందామన్నారు. భారత రాజ్యాంగం పై విద్యార్థలకు వ్యాసరచన పొటిలు నిర్వహించి, భారత రాజ్యంగ పుస్తకాలను,అంబెద్కర్ గారి జీవిత చరిత్ర పుస్తకాలను అందించాలని కోరారు. సదస్సులు, సమావేశాలు,పాదయాత్రలు చేసి రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, సొదరబావం,సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం,లౌకికవాదం,సామ్యవాదం పై ప్రజలలో ఆవగహన కల్పించాలన్నారు.డిసెంబరు 3 న వికాలంగుల దినొత్సవాన్ని నిర్వహించాలని కార్యకర్త లకు సూచించారు.డిసెంబరు 6 బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతిని జరిపి స్పూర్తి ని కొనసాగించాలన్నారు.డిసెంబరు 10 న మానవ హక్కుల దినోత్సవం జరపి హక్కుల పై అవగహన పెంపొందించాలన్నారు. డిసెంబరు 25 న మను అధర్మ శాస్త్రాన్ని మరొసారి దగ్ధం చేసి బాబాసాహెబ్ కు పునరంకిదామౌవుదమన్నారు.జనవరి 3 న చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా జరపుకొవాలని పిలుపు నిచ్చారు.ప్రతి నెల చివరన జరిగే పౌర హక్కుల దినోత్సవాలు సక్రమంగా జరపాలని తహసీల్దారు లకు వినతిపత్రాలు ఇచ్చి దినొత్సవంలో పాల్గొని చట్టాల పై ప్రజలకు అవగహన కల్పించాలన్నారు.భారత రాజ్యాంగం అమలులో కి వచ్చిన సందర్భంగా జరుకునె జనవరి 26 గ ణతంత్ర వేడుకలలో జెండా వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటాలను పెట్టాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం,భారత రాజ్యాంగ పీఠిక,ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరొధక చట్టం,ఎస్సీ ఎస్టీ SDF చట్టం,విద్యా హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హమి చట్టం,సామాజిక భద్రత చట్టం,ఆహర భద్రత చట్టం,భూసంస్కరణల చట్టంఅసైన్డ్ భూ హక్కుల చట్టం, సమాచార హక్కు తదితర చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ఉద్యమించాలన్నారు.అం బేద్కర్ ఆభయ హస్తం అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలన్నారు. 60 రోజుల ప్రచారొద్యమం లో ప్రజల గోడు వినాలని కార్యకర్త లకు పిలుపు నిచ్చారు. పాఢశాలలను,సంక్షేమ హస్టళ్ళను,గురుకులాలను ,ఉపాధి హమి పని ప్రదేశాలను సందర్శించి సమస్యలను గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షడు దుబాషి సంజీవ్ ,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ ,వివిధ దళిత సంఘాల నాయకులు మండల యాదగిరి,జిడిపల్లి లక్ష్మణ్ ,పాటల మల్లన్న,బాబు,గరుగుల శ్రీనివాస్,ఎల్లన్న,సిద్ధిరాములు,కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్న పాఠశాల విద్యార్థులు

**జహీరాబాద్, నవంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ ఝరాసంగం మండల మేధపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగం ఆమోదించ బడిన రోజు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కాంచన ప్రధాన ఉపాధ్యాయులు శివచెందర్, యువ నాయకులు అభిలాష్ రెడ్డి, పరమేశ్వర్, శేఖర్, మజార్ ఎన్.పి.ఎస్ చైర్మన్, వివోఏ వసంత తదితరులు పాల్గొన్నారు. యువ నాయకులు అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ. కుల, మత, ప్రాంత, పేద, ధనిక తదితర భేదాలు లేకుండా దేశంలోని పౌరులందరికీ సమాన న్యాయాన్ని అందించిన రాజ్యాంగం ఆమోదించబడిన రోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రశ్నించే హక్కు ను రాజ్యాంగం రూపొందించిందని, రాజ్యాంగంలోని ప్రతి విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధస్సు గల వ్యక్తి అని, అనేక కష్ట నష్టాలు పడి భవిష్యత్తు తరాల వారికి ఇబ్బందులు కలగకుండా పలు చట్టాలను రూపొందించిన మహనీయుడని కొనియాడారు. తరువాత అందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం విలువలు కాపాడాలి...



**మనోహరాబాద్,నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )** మండలంలోని దేశ భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు గడుస్తున్నా ప్రతి ఒక్క రూ భారత రాజ్యాంగం విలువలు కాపాడాలని కళ్ళకల్ విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ అన్నారు. కళ్ళకల్ సెక్షన్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ 26వ తేదీ 1969 వ రోజున దేశ భారత రాజ్యాంగం ఆమోదించబడిందని భారతరాజ్యాంగం ఏర్పడే 75 సంవత్సరాలు అయిందన్నారు.ప్రతి పౌరుడు భారతరాజ్యాంగం విలువలు కాపాడాలని ఆయన గుర్తు చేశారు. భారత రాజ్యాంగం నైతిక విలువలు కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కళ్ళకల్ విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీరింగ్ ఆనంద్,లైన్ ఇన్స్పెక్టర్ లింగనాయక్, చంద్రమౌళి, అశోక్, చందు, రాము, సబ్ స్టేషన్ ఆపరేటర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



**సిర్గాపూర్ నవంబర్ 26(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో మంగళవారం నాడు మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా బీసీ కాలనిలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరైనా 5 లక్షల సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్, డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అధికారులతో, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు తాహిర్ అలీ, కద్పల్ నందు పటేల్, భూమ్ గొండ, చంధ్యా నాయక్ హుసేన్, శివకాంత్ పటేల్, సంగమేష్ పటేల్, సాయి చరణ్, గుత్తి రమేష్, జైరాజ్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ మండల మాల కమిటి అధ్యక్షుడుగా జి.తుకారం



**సిర్గాపూర్ నవంబర్ 26(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల మాల సంఘం అధ్యక్షునిగా మంగళవారం నాడు నూతన కమిటీని తాలూకా మాల అధ్యక్షుడు విశ్వనాద్ ఆధ్వర్యంలో సిర్గాపూర్ మండల కమిటీ అధ్యక్షుడిగా జి.తుకారంను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సాయిలు, జనరల్ సెక్రెటరీ బాలయ్య, జాయింట్ సెక్రెటరీ పిరప్ప, కోశాధికారి అశోక్, కార్యవర్గ సభ్యులు శంకర్ వాసర్, భీమయ్య చీమలపాడు, అర్జున్ పొట్టి, బి.తుకారం అంతర్గం, కృష్ణ నల్లవాగు, రవి వంగ్దాళ్, నగేష్ ఉజులంపాడ్, సలహాదారులుగా హెచ్.యాదగిరి, పెంటరాజ్, ఎం.రమేష్, సాంసాన్, తుకారం, హెచ్.సాయిలు, సంఘం అధ్యక్షులు నర్సింలు, పాపయ్య అంబేద్కర్, ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మాల కమిటి నాయకులు మండలం మాల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా రేణుక మాతా అభిషేకం

**కొల్చారం ప్రజాజ్యోతి :** రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని మ్యాదరి అర్చన నాగరాజు, మ్యాదరి యాదమ్మ విఠల్ దంపతులు కోరుకున్నారు. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 49 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గఫార్ మియా, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఏపిఓ మహిపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఉమా రాజగౌడ్,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,దుర్గపతి,అనిల్, సత్య నారాయణ గౌడ్, సుధాకర్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ దేవాలయానికి 60,000 వేల రూపాయల గ్రానైట్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అందజేత



**చిన్నకోడూర్ ,నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** మండల పరిధి కస్తూరిపల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయానికి మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు 60,000 రూపాయల గ్రానైట్ ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు ,మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు కృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు.మాజీ సర్పంచ్ పద్మ గోవింద గిరి, మాజీ ఉప సర్పంచ్ స్వామి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ బాల్ రాజు నాయకులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దారం శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల ప్రధాన కార్యదర్శి పడగ లింగం, మనోజ్ ,ముదిరాజ్ సంఘం సభ్యులు ,బాలయ్య ,చంద్రం, రమేష్,లక్ష్మణ్ ,లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## మడలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల పట్టణంలో గత 5 రోజులుగా జరుగుతున్న మడలేశ్వర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఆహ్వానించి శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రజక కుల ఆరాధ్య దైవం అయిన మడలేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది అని...ఆ మడలేశ్వర స్వామి ఆశీస్సులు చేర్యాల పట్టణ ప్రాంత ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు..కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, బి.ఆర్.ఎస్. నాలుగు మండలాల యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య రాచకొండ శీను తుమ్మలపల్లి కనకయ్య బసవరాజు యాదగిరి ఎర్రోళ్ల పరశురాములు రాచకొండ సత్యం బసవరాజు శ్రీశైలం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్తాల బాల్ నర్సయ్య అంకుగారి శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్ మంగోల్లు చంటి సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అనంతుల మల్లేశం టౌన్ అధ్యక్షుడు ముస్తాల నాగేశ్వరరావు వడ్లకొండ శ్రీనివాస్ వంకలభరణం నరసయ్య కూరపాటి మధుసూదన్ పచ్చిమట్ల సిద్ధిరాములు పచ్చిమట్ల మానస గజరాజు చందు కందుకూరి సిద్ధి లింగ చింతల పరశురాములు పాక పరశురాములు ఎన్నారెడ్డి యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం చాలా గొప్పది

*** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి**

**సిద్దిపేట ప్రజాజ్యోతి** ప్రపంచంలోకెల్ల భారత రాజ్యాంగం చాలా గొప్పదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు.75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం సిద్దిపేటలోని పాత బస్టాండ్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి బిజెపి శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు సామాజిక,ఆర్థిక, రాజకీయ, విషయాల్లో సమానత్వం కల్పించిందని అన్నారు.భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అందరికీ స్వేచ్ఛ,సమానత్వం రాజ్యాంగంలో కల్పించరన్నారు. భారతీయ విలువలు,ఆదర్శాలను ప్రతిబింబించేలా భారత రాజ్యాంగం రూపొందించుకొని 1949 నవంబర్ 26 నాడు ఆమోదించుకున్న రోజు దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజు అన్నారు.గత 75 ఏళ్లుగా భారతదేశంలో మూల విలువలు,సామాజిక స్పృహలను భారత రాజ్యాంగం సంరక్షిస్తుందన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు విభీషణ్ రెడ్డి,తుంగ కనకయ్య,కోడూరి నరేష్,బైరి శంకర్,బాసంగారి వెంకట్, తొడుపునూరి వెంకటేశం,సదానందం,సంతోష్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని..



**జగదేవపూర్, 26(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కి పూల మాల వెయ్యడం జరిగింది. జై భీమ్ యూత్ కమిటీ అధ్యక్షులు మచ్చ హరీష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కృషిని ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకుని రాజ్యాంగ పరిరక్షణలో తమంత భాగస్వాములు అవుతామని, ప్రజాస్వామ్యం మనుగడలో భారత రాజ్యాంగాన్ని కీలకపాత్ర, దేశానికి ఆత్మ వంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత,ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలను అన్ని వర్గాలకు అందజేయాలని కోరుతూ అలాగే యువత సరైన విషయం నడుస్తూ రాజ్యాంగం ఫలాలను ఆస్వాదించి మంచి భవిష్యత్తుని నిర్మించుకోవాలి అని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలశం గౌడ్ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కొంపల్లి కర్ణాకర్, మాజీ వార్డ్ మెంబర్స్ మచ్చ గణేష్,కొంపల్లి మహేష్ ,బుద్ధ సత్యం నాయకులు దాచారం కనకయ్య, కొంపల్లి శీను, యూత్ నాయకులు శీను, భాస్కర్ ,ప్రశాంత్,బాలకృష్ణ,జై భీమ్ యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులు గడ్డం కనకయ్య, ఎం ప్రణీత్, మచ్చ అరవింద్, ఆకాష్ ,చక్రి ,గడ్డం నవీన్, గడ్డం ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగం వర్ధిల్లాలి

*** కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి**




**జగదేవపూర్, 26(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలోని మునిగడప గ్రామంలో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం నవంబర్ 26 1949లో రాజ్యాంగ సభకు ఆమోదం జరిగిందని జనవరి 26 1950 లో భారత రాజ్యాంగాన్ని అమలులోకి వచ్చిందని అన్నారు. భారత రాజ్యాంగం భారతదేశానికి గుండెకాయ లాంటిదని రాజ్యాంగ ప్రకారం మనుషులందరూ సమానమని కులమత బేధాలు మత ద్వేషాలు లేకుండా భారత ప్రజలందరూ సమానమని చెప్పేది భారత రాజ్యాంగమని అన్నారు. నవంబర్ 26 2015 లో నుండి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత రాజ్యాంగం దినోత్సవం ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాలయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మరాఠి వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకులు పంచేద్దుల ప్రసాద్, కెవిపిఎస్ నాయకులు మరాఠీ ఐలయ్య, టిఆర్ఎస్ నాయకులు కొలిచేలమ ఐలయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రం వేసిన రామకోటి రామరాజు

*** 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భారత రాజ్యాంగం**
***భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి భారతీయునికి గర్వకారణం**

**రాయపోల్ నవంబర్ 26 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగం అమోధించి 75సంవత్సరాలు పూర్తి ఐన శుభ సందర్బంగా భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్బంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణం. ఎందుకంటే ఇది మన రాజ్యాంగాన్ని అమోదించిన రోజు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని అమోదించారు. కొట్లాడి ప్రజల ఆశయాలకు ప్రతిభింభం భారత రాజ్యాంగం



## రాజ్యాంగ విలువలను... మత సామరస్యాలను కాపాడుకోవాలి

*** సిపిఎం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ మల్లేశం**



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** రాజ్యాంగం స్ఫూర్తిగా మత సామరస్యలు పాటించాలని సిపిఎం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.మల్లేశం అన్నారు.75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న,భారతదేశంలో ఇప్పటికీ అలాంటి పరిస్థితులు కనిపించడం లేదన్నారు.మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలు కాపాడాల్సింది పోయి ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రభుత్వ పాలన చేస్తున్నారని మండిపడ్డారు.భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్నప్పటికీ మతోన్మాద చర్యలు తీసుకుంటూ దేశానికి నష్టం చేస్తుందని,రాజ్యాంగం ఉన్న అన్ని విషయాలు కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని గుర్తు చేశారు.సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు,ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కద్వల్ లో ఘనంగా మన ఊరిలో పనుల జాతర కార్యక్రమం



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్వల్ గ్రామంలో మంగళవారం నాడు 26-11-2024 రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవ శుభ సందర్భంగా మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, ఉపాధి హామీ పనిలో 100 రోజులు పూర్తి చేసిన వ్యక్తులకు పంచాయితీ కార్యదర్శి అరుణ్, మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మనోహర్ రెడ్డి, నారాయణరెడ్డి, గాండ్ల రాములు, చాకలి సాయిలు, లక్షమయ్య, అనంత్ రెడ్డి, దుర్గయ్యా తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** సమగ్రశిక్షా విద్యావ్యవస్థలో సుమారుగా 15 నుంచి 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరి చేస్తూ విద్యావ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న వివిధ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆలోగ మినిమం టైమ్ స్కేల్ ప్రకటించాలని రాష్ట్ర కమిటీ, రాష్ట్రస్థాయి అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు TSSUS రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈరోజు టేక్మాల్ మండల శాఖ అద్వర్యంలో సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని /తక్షణమే పేస్కేల్ అమలు చెయ్యాలని మధ్యా హ్న భోజన విరామం సమయంలో నల్లబ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపినారు.ఈ కార్యక్రమం లో ఎంఐఎస్ శ్రీకాంత్, డాటా ఎంట్రీ ఆపరేటర్ స్వామి, సిఆర్పి శివరాజ్, ధర్మ్య, కేజీబీవీ ఎస్ఓ బాలమణి, సి ఆర్ టి లు, నాన్ టీచింగ్ సిబ్బంది, పి టి ఐ లు, మెసెంజర్, తదితర సమగ్ర శిక్షా ఉద్యోగులు అందరు పాల్గొన్నారు.



## లగచర్ల రైతులకు అండగా వెళుతున్న గిరిజన నాయకులు ముందస్తు అరెస్టు

పరిగి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి): చలో కొడంగల్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ లగచర్ల రైతులకు అండగా వెళుతున్న ఎల్.హెచ్.పి.ఎస్, బియంపి, బియంయం, గిరిజన నాయకులను పరిగి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగబద్ధంగా దేశమంతటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుతుండగా అందులో భాగంగా మంగళవారం కొడంగల్ నియోజకవర్గం లో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ లగచర్ల, రోటి బండ తండా, గడ్డమీద తండా, ఈదులకుంట తండా, మైసమ్మ గడ్డ తండా, దుద్యాల, పోలేపల్లి, హకీంపేట్, రైతులకు అండగా నిర్వహిస్తున్నటువంటి ర్యాలీని ప్రభుత్వం పోలీసులు ద్వారా అక్రమంగా



ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని గిరిజన నాయకులు అన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ప్రభుత్వ వైఖరి మొండి వైఖరి నశించాలని, రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని వారిని కోరడమైనది అన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీల రాజకీయ లబ్ధికోసం లంబాడి రైతులను బలిచేస్తే ఊరుకునేది లేదని త్వరలో రాజ్యాంగబద్ధంగా ప్రగతి భవన్ ముట్టడిస్తామని లేనియెడల లంబాడి సంఘాలు, సామాజిక ప్రజా సంఘాలు వివిధ పార్టీలను కలుపుకొని భవిష్యత్తు కార్యసిరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. దానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు, బి.ఎం.పి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మూర్ఛ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి గోవింద్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ నాయక్, జె శీను నాయక్ జి వి ఎస్ జిల్లా నాయకులు, ఎం రవీందర్ నాయక్ డిఎంపి దోమ మండల నాయకులు, ఏం బాబు నాయక్ దోమ మండల కార్యదర్శి, ఎన్ హరిలాల్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగుల అన్నం ఎలా తినాలి!

**-ఓవైపు పాఠశాల విద్యార్థులతో అధికారుల పంక్తి భోజనాలు**

**-పురుగుల అన్నంతో కరన్ కోట్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల పస్తులు**

**-మధ్యాహ్నం భోజనంలో పురుగులు**

తాండూర్ నవంబర్ 26 ప్రజా జ్యోతి :- ఓవైపు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులకు మంచి పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో





స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి అధికారులు సహపంక్తి భోజనాలు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. దీంతో మంగళవారం రోజు తాండూరు మండలం అంతారం ప్రాథమికోన్నత పాఠశాలలో మండల తాహసిల్దార్ తారా సింగ్, మండల విద్యాధికారి వెంకటయ్యతో పాటు పలువురు అధికారులు కలిసి విద్యార్థులతో సహ పంక్తి భోజనం చేశారు. ఇక్కడ అంతా బాగానే ఉన్నప్పటికీ కరన్ కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రం విద్యార్థులకు పురుగుల అన్నం వండి పెట్టారు. దీంతో విద్యార్థులు మధ్యాహ్నము భోజనాన్ని పారవేసి పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందనీ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో ఏమాత్రం నాసిరకంగా ఉన్న సహించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేస్తూ అధికారులను తనిఖీలు చేసి మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ఉండెలాగున చూడాలని ఆదేశాలు ఉన్నాయి. ఇవేమీ పట్టించుకోని నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు భోజనం వడ్డిస్తున్నారంటూ విద్యార్థులకు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తాహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ,

బషీరాబాద్ నవంబర్ 26 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం మంతటి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం రోజు తహశీల్దార్, వెంకటేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ సుధాకర్ రెడ్డి కలిసి మధ్యాహ్న భోజనాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. వంట చేసి బియ్యాన్ని పరిశీలించి, వంటగది శుభ్రంగా ఉందా లేదని చూడడం జరిగింది విద్యార్థులతో భోజనం మంచిగా వండుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు .విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని పెట్టాలని సూచించారు. గుడ్లు, పండ్లు, రాగి జావా, వంటివి పౌష్టికాహారం కాబట్టి తప్పకుండా మెనూ పాటించాలని తెలిపారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచాలి విద్యార్థులకు త్రాగడానికి మంచినీటి సమస్య ఉండకూడదు అని అన్నారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వండి పెట్టాలని మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## 10 ఏళ్లలో బిఆర్ఎస్ చేసిన లూటీని పూడుస్తున్నాం

-ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా

-రైతుల పొలాలకు వెళ్లేందుకు 15 లక్షలతో రోడ్డు నిర్మాణం

-గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి 20 లక్షల నిధులు

-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ నవంబర్ 26 ప్రజా జ్యోతి:- బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించిన పదేళ్ల కాలంలో చేసిన లూటీని పూడ్చిందుకే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోనూరు గ్రామంలో మంగళవారం రోజు ఏర్పాటు చేసిన ప్రజాపాలన



వారోత్సవాల సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ నిధులతో చేపట్టే పార్మిషన్ రోడ్డు నిర్మాణానికి రూ 15 లక్షల నిధులను కేటాయించమన్నారు. రైతులకు పొలాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలన్న లక్ష్యంతోనే దారి నిర్మాణానికి చర్యలు తీసుకున్నమన్నారు. అంతే కాకుండా రైతుల విన్నపం మేరకు సర్వే చేయించి రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని సూచించారు. స్థానిక మాజీ సర్పంచ్ తో పాటు పలువురు నాయకుల విన్నపం మేరకు రూ 20 లక్షల నిధులతో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని హామిచ్చారు. అదేవిదంగా పాఠశాల ప్రహరీ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.తాండూరు నుంచి బషీరాబాద్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ 30 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఎస్సీ కాలనీ అభివృద్ధి కోసం మరో 10లక్షలతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రూ 100 కోట్ల రూపాయలతో



తాండూర్ హైదరాబాదు రోడ్డు నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్,మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు నాగప్ప, మాజీ సర్పంచ్ గోవిందు, గుర్రంపల్లి రాందాస్,నాయకులు నర్సిరెడ్డి, కోతి గోపాల్ హరీశ్వర్ రెడ్డి, ఎంపీడీవో విశ్వప్రసాద్, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని బాధ్యతగా జరుపుకుందాం

- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంచనపల్లి శ్రీనివాస్ పిలుపు

పరిగి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి): 1949సం నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించింది. అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిందని, అందుకే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను, జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నామని ఉపాధ్యాయులు అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, జతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు. నేడు 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని బాధ్యతగా జరుపుకుందాం! మాన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం!! అని పిలుపునిచ్చారు. సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం లాంటి ప్రత్యేకతలతో మన రాజ్యాంగం విలసిల్లుతున్నదని, లౌకిక రాజ్యం అంటే మతాతీత రాజ్యం కాదు, రాజ్యానికి మతం వుండదని. 1949సం నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిందని గుర్తు చేశారు. సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం లాంటి ప్రత్యేకతలతో మన రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం అలాగే రాజ్యాంగ విలువలను ప్రచారం చేయడం ఒక విధిగా ఆచరించాలని, అప్పుడే సమాజంలో హింస, లైంగిక దాడులు, మత విద్వేషాలు పూర్తిగా తగ్గుతాయని, మన పిల్లలు విజ్ఞానవంతులుగా తయారవుతారని విజ్ఞప్తి చేస్తూ, విద్యార్థులకు ప్రభుత్వాలు పాఠశాలలో రాజ్యాంగాన్ని అందించాలని ప్రభుత్వాలను మంచనపల్లి శ్రీనివాస్ కోరారు. భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ 1947 ఆగస్టు 15న మన ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన సంగతి తెలిసిందేనని స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న ఇండియాలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా రాజ్యాంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడిందని అన్నారు. ఈ సందర్భంగా భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతోపాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారని అన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగా.. జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు దేశం, రాజ్యాంగాన్ని కాపాడాలని అందుకోసం ప్రభుత్వాలు కృషి చేయాలని మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

- ప్రతి ఒక్కరు ఒకరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్26 (ప్రజా జ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటరుగా తమ పేర్లు నమోదు






చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం బారత రాజ్యంగము దినోత్సవం సందర్బంగా ఓటరు అవగాహన్ కార్యక్రమంలో బాగంగా పట్టణం లో ఎన్నె పల్లి చౌరస్తా నుండి ఎన్ టి ఆర్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన 2కే రన్ ను అదనపు కలెక్టర్ సుదీర్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి లతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో బాగంగా ఓటరు అవగానః కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఓటు హక్కు ఆయుధం లాంటిదని, అయుదాన్ని మన చేతుల్లో తీసుకోవాలంటే తప్పని సరిగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు ఇందుకు గాను ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఏం ఆర్ ఓ , బి ఎల్ ఓ ల దగ్గర, ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో గాని , పక్క ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్ళు , అక్కా చెల్లెలు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలని అన్నారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఓటు అమూల్యమైనదని,18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటు హక్కు పై అవగాహనా కలిపించుకొని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. 'భారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ, న్యాయమును, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన - వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని' ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో స్వీప్ నోడల్ అధికారి ఏం.ఎ సత్తార్ , డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు , వివిధ శాఖల ఉద్యోగులు, అన్ని కళాశాలల , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది మహాత్మా గాంధీ అయితే తెలంగాణకు స్వాతంత్రాన్ని తెచ్చిన తెలంగాణ జాతిపిత కేసిఆర్ : శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్.

కుత్బుల్లాపూర్ నవంబర్ 26(ప్రజా జ్యోతి ) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈనెల 29న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమ నిర్వహణపై గండి మైసమ్మలోని బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు అధ్యక్షతన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దీక్షా దివాస్ కార్యక్రమ జిల్లా ఇంచార్జ్ శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో అడుగడుగునా



వివక్షకు గురైన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కేవలం స్వరాష్ట్ర సాధనతోనే సాధ్యమని నమ్మి "తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో" అనే ఉద్యమ పంథాలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన దార్శనికుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా అందరిని ఏకం చేస్తూ కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు నవంబర్ 29, 2009 తేదిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం దీక్షా దివాస్ పేరుతో నాటి ఉద్యమ తీరును నెమరువేసుకోవడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి అభివృద్ధి పరిచిన తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అని, గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ప్రభుత్వ మార్పుతో నాడు అభివృద్ధి - సంక్షేమం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజలను అవస్థల పాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి లకు ఎండగట్టేందుకు తెలంగాణ సమాజాన్ని మరోమారు ఐక్యం చేస్తూ రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వంతో కొట్లాడే బాధ్యత మనందరిపై ఉంది. దీక్షా దివాస్ రోజును స్మరించుకుంటూ దీక్షా దివాస్ రోజున ప్రతి కార్యకర్త తమ ఇంటి ముందు కెసిఆర్ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. కావున ఈనెల 29వ తేదీన ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే దీక్షా దివాస్ కార్యక్రమానికి ప్రతి నాయకుడు, కార్యకర్త స్వచ్ఛందంగా తరలివచ్చి దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహా నాయకులు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రభుత్వ మార్పుతో కేవలం 11 నెలల వ్యవధిలో అభివృద్ధిలో దేశంలోనే అట్టడుగు స్థానంలో నిలిపి సామాన్య, మధ్యతరగతి ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలపై సమర శంఖం పూరించేందుకు దీక్షా దివాస్ కార్యక్రమంతోనే మరో మారు అంకురార్పరణ జరగాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన కార్పొరేటర్లు, మేయర్ లు, మున్సిపల్ చైర్మన్ లు, పాక్స్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 26(ప్రజా జ్యోతి ) మేడ్చల్-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా శ్రీ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ గా బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ గా విట్టల్ నాయక్, ప్రధమ కార్యదర్శి, డైరెక్టర్లు కొలన్ మాధవ్ రెడ్డి మరియు గాదె వినోద్ ప్రమాణ స్వీకరణ సందర్బంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ గ్రంథాలయ పరిషద్ చైర్మన్ డాఎం. ఎం. డీ రియాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బంద్రు శోభారాణి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ మరియు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రమాణ స్వీకరణ మహోత్సవం మరియు నుతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రకాష్ గౌడ్ , జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు గణేష్, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, న్. స్. యూ. ఐ నాయకులు, ఐ. న్. టి. యూ. సి నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## అందోల్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజా జ్యోతి..సంగారెడ్డి జిల్లా ( నవంబర్ 26) అందోల్ ప్రతినిధి .

సంగారెడ్డి జిల్లా:అందోల్.పుల్కల్ మండలాలలో గల గ్రామీణ ప్రాంతాల రోడ్ల మరమ్మతుకు.ఎట్టకేలకు మోక్షం లభించింది. రు. 8.40..కోట్ల నీధులతో. 8.గ్రామాలకు వెళ్లేందుకు ఈరోజు మరమ్మతులు చేపడుతున్నారు. అందోల్ మండలంలోని పోతిరెడ్డిపల్లి. చౌరస్తా నుండి వయ మాసన్పల్లి.వరకు వెళ్లే బిటి రోడ్డును రు.2.38.కోట్ల నిధులతో ఈ బీటి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు.రోళ్ళపాడు. చౌరస్తా నుంచి.గ్రామానికి వెళ్లే దారికి రు.1.40.కోట్లతో.నిర్మాణ పనులు చేపడుతుండగా.పుల్కల్.మండల.పరిధిలోని. కోడూరు.చౌరస్తా నుంచి. కొండారెడ్డిపల్లి.వయా బొమ్మ రెడ్డి గూడెం.గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్ల నిర్మాణ పనులకు.రు.4.69.కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ రోడ్ల మరమ్మతుకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ఈరోజు. కోడూరు.వద్ద ఈ బీటి రోడ్ల ప్రారంభోత్సవానికి.ఈరోజు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు. పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ.అధ్యక్షుడు. మల్లన్న గారి దుర్గారెడ్డి. మరియు ఆందోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.బి శివరాజ్. పుల్కల్ మండల సీనియర్ నాయకులు బోయిన శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు అంజయ్య సతీష్ ఫక్రు వజిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు నిరంజన్ వివిధ మండలాల పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు..



## చొప్పదండి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

చొప్పదండి, నవంబర్ 26 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం



నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. డ్రోన్ ద్వారా సాగు చేసే పద్ధతిని వివరించారు. విత్తనాలు విత్తే పద్ధతిని, పురుగు మందులు పిచికారి చేయడం, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. దుక్కి దున్నకుండా మొక్కజొన్న సాగు చేసే విధానాన్ని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

రాయికల్,నవంబర్-25,(ప్రజాజ్యోతి): ప్రజా పాలన విజయోత్సవాలు సందర్భంగా పంచాయతీ దినోత్సవం లో భాగంగా రాయికల్ మండలం అల్లిపుర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 4 లక్షలతో మరుగుదొడ్ల





నిర్మాణానికి భూమి పూజ చేసి,గ్రామం లో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . రాజ్యంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సామూహిక ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు,మండల నాయకులు,అధికారులు,ఉపాధ్యాయులు,యువకులు,ప్రజలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంపై సమదృష్టి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ,నవంబర్ 26 (ప్రజా జ్యోతి): మండలంలోని చాకుంటలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, మరో 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం మొత్తం 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్నారు.



ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం జన రంజక పాలనను సాగిస్తున్నదని అన్నారు. విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిలో వేగం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ,నవంబర్ 26 ( ప్రజా జ్యోతి): గంగాధర మండల కేంద్రంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక వేస్తుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ఏడాది కాలం విజయవంతంగా పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధిలోకి దూసుకెళ్తుందని ఆకాంక్షించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న,తాళ్ళ శ్రీనివాస్ ,రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య,బట్టు లక్ష్మణ్ నారాయణ ,కర్ర విద్యాసాగర్ రెడ్డి, వోడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,జాగిరపు శ్రీనివాసరెడ్డి,పడితపల్లి కిషన్, అట్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేశంలోని ప్రతి పౌరుడు 'భారత రాజ్యాంగాన్ని' గౌరవించాలి

### - ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

కోరుట్ల నవంబర్ 26 ప్రజాజ్యోతి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని



దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని దేశంలో జీవిస్తున్న ప్రతి పౌరుడు గౌరవించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు.మంగళవారం కోరుట్లలో 75 వ భారత



రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోరుట్ల సిఐ సురేష్ బాబుతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి విద్యాలయంలో భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్పించాలని చిన్న నాటి నుండే పిల్లలకు రాజ్యాంగం పట్ల అవగాహన పెరిగి దాని విలువలతో పాటు సమాంతర సౌరబాలు వెల్లువిరుస్తాయని తమకై పొందుపర్చిన హక్కులుతెలుస్తాయన్నారు.హమారా సంవిదాన్ హమారా స్వాభిమాన్ పేరిట భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవాలు చేయడం అభినందనీయమని పేట భాస్కర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి,కౌన్సులర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, డివిజన్ అధ్యక్షులు వుయ్యాల శోభన్,పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్ నాయకులు చిట్యాల లచ్చయ్య,పసుల కృష్ణ ప్రసాద్, బలవంతుల సురేష్, మోర్తాడ్ రాజశేఖర్, ఎస్ మహేష్, అల్లం రాజమౌళి, భఃపెల్లి నగేష్,కండ్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, నవంబర్26,ప్రజాజ్యోతి : జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో మంగళవారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత



రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యాక్షులు ఎం.సదయ్య మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని చదవాలని, రాజ్యంగాపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగ మని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించాలనీ, దేశ గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు.. రాజ్యాంగ ఏర్పాటుకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎం మాధవి, డాక్టర్ కె.రాజేంద్రం, డాక్టర్ గణేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవి, ఎల్.రవిందర్, పి.శ్రీనివాస్ రెడ్డి. ఉమాకిరాల్, కిరణ్ కుమార్, మమత, రమేష్,రవి ప్రకాశ్, సుష్మ, ప్రకాంత్,అరుణ్ విద్యార్థిని పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలి..

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ...

### చిగురుమామిడి మండల ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి కమిటీల ఎన్నిక...

చిగురుమామిడి నవంబర్ 26 (ప్రజాజ్యోతి) ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను



తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ ఆరోపించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఎమ్మార్పీఎస్,ఎం.ఎస్.పి మండల కమిటీల ఎన్నిక మండల ఇన్చార్జి కాథ మల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన మండల కమిటీల నిర్మాణంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గా రామంచ గ్రామానికి చెందిన దొబ్బల బాబు నియామకం అయ్యారు.ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు గా నవాబుపేట గ్రామానికి చెందిన మట్టెల లక్ష్మణ్ మాదిగలను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ తునికి వసంత్ లు నియమించినట్లు తెలిపారు.ఈ




కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దండు అంజయ,జిల్లా అధికారప్రతినిది జిల్లేల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు చెంచాల నవీన్ మాదిగ,జిల్లా అధ్యక్షులు ఏడెల్లి సంపత్ మాదిగ,జిల్లా కార్యదర్శి అదిమల్లయ్య,బెజ్జంకి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంగళపల్లి గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చి తిరుతా

### ఇచ్చిన మాట ప్రకారమే గ్రామ ప్రధాన రహదారికి భూమి పూజ చేశాం

### వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట నవంబర్ 26 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మంగళపల్లి గ్రామంలో 1 కోటి 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణనికి,1 కోటి 90 లక్షలతో కొలనూరు రామన్నపేట మధ్య రోడ్డు బ్రిడ్జి నిర్మాణనికి,మల్కాపేట గ్రామంలో



రామలయనికి 90 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణనికి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, తో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ స్తులు,మహిళలు ప్రభుత్వ విప్ కు బతుకమ్మలు,బోనాలతో ఘన స్వాగతం పలికారు..ఆనంతరం మల్కాపేట గ్రామంలో ని రామాలయంలో స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూమంగళపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక నేడు నెరవేరిందని గత ప్రభుత్వ హయాంలో నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కనీసం పట్టించుకునే పాపాన పోలేదని ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు భూమి పూజ నిర్వహించన్నన్నారు.మధ్య తరగతి భావజాలం ఉన్నవారి చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని అనడానికి ఇదే నిదర్శనమని ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం మీలో ఒకడిగా ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా ఉంటూ మీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతున్నని 11 నెలలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటున్ననని వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి శంకుస్థాపన జాతర జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పంచాయితీ రాజ్ మంత్రి సితక్క లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని 13 పనులకు 13 కోట్ల 40 లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపన నిర్వహించడం జరుగుతుందని మొన్న వేములవాడకు ముఖ్యమంత్రి వచ్చిన రోజు వరాల జల్లు కురిపించారన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసుకొస్తున్నామని ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు 10 లక్షల ఆరోగ్యశ్రీ పెంపు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామని కొనుగోలు కేంద్రాల్లో గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి రైతులు తేడా చూస్తున్నారని దేశ చరిత్రలో ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని దేశానికి తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా ఉండేలా రైతు రుణమాఫీ చేశామ్మన్నారు గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావలా చేసింది తప్ప రైతులకు చేసిందేమీ లేదనివేములవాడ ఆలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు,ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మల్కాపెట రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేసి నీటితో నింపుతామని మీకు ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటానని మన ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతున్నని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,నాయకులు కచ్చుకాయల ఎల్లయ్య,బాలరాజు,తాళ్లపల్లి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొర్ర రవీందర్, రుక్మిణి,పెంతల శ్రీనివాస్,అజీమ్ పాషా,మానుక సత్యం, బొయిని దేవరాజు,ఏదురుగట్ల అంజయ్య, బందెల సదానందం, నాయిని ప్రభాకర్ రెడ్డి,బాలరాజు, సల్ల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ దేవాలయానికి బోరు, మోటార్ మంజూరు

చొప్పదండి ,నవంబర్ 26 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రంలోని దుర్గమ్మ దేవాలయానికి మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోరు, మోటార్ మంజూరు చేశారు. చాకుంటలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యేకు దుర్గగుడి, సమ్మక్క సారలమ్మ గద్దెల కార్య



నిర్వాహకుడు చీకట్ల లచ్చయ్య వినతి పత్రం సమర్పించారు. నీటి సౌకర్యం లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే సత్యం వెంటనే నిధులు మంజూరు చేశారు.కాగా అడగగానే వెంటనే నిధులు మంజూరు చేసిన భక్తుల ఇక్కట్లు తొలగించిన ఎమ్మెల్యేకు చీకట్ల లచ్చయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకుడు పురం రాజేశం, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ వొల్లాల కృష్ణహరి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## యాదగిరి ఎమ్మెల్సీగా గెలవాలని ముడుపు

చొప్పదండి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి): ట్రస్మా రాష్ట్ర నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న యాదగిరి శేఖర్ రావు ఎమ్మెల్సీగా గెలవాలని ముడుపు



కట్టారు. చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ట్రస్మ రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి పలువురు కరస్పాండెంట్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్లు ప్రత్యేక పూజ కార్యక్రమాలను అభిషేకాలను నిర్వహించి భక్తుల కోరిక మేరకు ముడుపు కట్టి అమ్మవారి సన్నిధానంలో ఉంచినారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశీర్వచనాలను తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పట్టణంలోని పలువురు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు నిరసన

గోదావరిఖని , నవంబర్ 26(ప్రజాజ్యోతి): రైతు వ్యతిరేక 3నల్ల చట్టాలు,కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఐఎఫ్టియు గోదావరిఖని లో ఆందోళనకు దిగింది.మంగళవారం పైలాన్ చౌరస్తాలో యూనియన్




నాయకులు,కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఇ.నరేష్,అఖిలభారత రైతు,కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని,ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని,ఈ చట్టాలను రద్దు చేసేవరకు దశలవారిగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం దుర్గయ్య,ఎడ్ల రవికుమార్,పైడిపల్లి రమేష్,ఎం కొమురయ్య, ఐ.సాంబయ్య,కే. మల్లేశం,ఈ.సతీష్,ఎండి పాషా,డి.కృష్ణారెడ్డి,గుండు రాజయ్య,గురుదత్త సాయి,ఎన్ బాలకృష్ణ,కాసర్ల మల్లేష్,సదయ్య,జనార్ధన్,ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగించిన ఎస్సై

కోరుట్ల నవంబర్ 26 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణానికి చెందిన రాసబత్తుల అభిలాస్ అనే యువకుడు ఈ నెల 15,వ తేదిన కోరుట్ల పట్టణ శివారులో తన ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు వెంటనే అభిలాస్ కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేసి మంగళవారం బాధితుడి అన్న మనిష్ కు కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ అందజేశారు.




ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని ఎస్ఐ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

టేకులపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి : మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండలం అధ్యక్షులు భూక్య దేవా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 7 లక్షల 76 వేల 500 రూపాయలను 29



మంది బాధితులకు చెక్కులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలైన గిరిజన, మధ్యతరగతి, బడుగు బలహీనవర్గాల ప్రజలకు రెక్క ఆడితేనే డొక్కాడే ప్రజలకు మెరుగైన వైద్యం చికిత్స చేయించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ప్రజల శ్రేయస్సు కొరకు ఇస్తున్న ఇంకా మరెన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుందని కోరం కనకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేంధర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బండ్ల రజిని, మండలం కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, మోకాళ్ళ పోషాలు,రవి, సర్దార్,ధర్మయ్య గౌడ్, మధు,ఎస్. సాయి,రేఖ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### సీసీ రోడ్లు , సైడ్ డ్రైనేజ్ 25 లక్షలతో శంకుస్థాపన

టేకులపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి : మండలం కేంద్రంలో శంభుని గూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామాల్లో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ లు 25 లక్షలతో ఎమ్మెల్యే కోరం కనకయ్య అభివృద్ధి పనులకు మంగళ వారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కోరం అన్నారు. ఎక్కడా లేనివిధంగా ఎన్నడూ లేనివిధంగా





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పల్లెలు పల్లెల అభివృద్ధి జరుగుతేనే రాష్ట్రం బాగుంటుంది. దేశం బాగుంటుంది అని భావించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు అని అన్నారు. ఇవే కాదు రాబోయే రోజులలో పేద ప్రజలకు ఉపయోగపడే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, మండల నాయకులు ఇది గణేష్, ఎం. పోశాలు, బండ్ల శ్రీనివాస్, ఎస్. సాయి, బి.ధర్మయ్య, పి ఆర్ ఎ ఈ నవీన్, స్పెషల్ అధికారి వెటర్నరీ డాక్టర్ సంతోష్, రేఖ శివాజీ, రవి, సర్దార్, మాజి సర్పంచ్ రేడియా నాయక్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృదే లక్ష్యం ఎమ్మెల్యే రాందాస్.

జూలూరుపాడు,నవంబర్ 26 (ప్రజా జ్యోతి )

జూలూరుపాడు మండల పరిధిలోని గంగారం తండా గాంధీనగర్ గ్రామాల్లో సుమారు మూడున్నర లక్షల విలువ గల అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు, 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడిన కేసీఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు, మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఘనత కేసిఆర్ దక్కించుకున్నాడని అన్నారు, రుణమాఫీ అనేది సాహసోపేతమైన నిర్ణయం అని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ఇందిరమ్మ రాజ్యం అన్నారు డిసెంబర్లో రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా కార్యక్రమాలను అమలుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం శాయశక్తుల ప్రయత్నం చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు దుద్దుకూరు మధుసూదన్ రావు,మాలోతు మంగీలాల్ నాయక్,ధారావత్ రాంబాబు,ఆర్కే నాయుడు,నరసింహారావు, సురేష్,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# హైటెక్ కాలనీలో సివిల్ ఇంచార్జికు వినతిపత్రం

### సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీలను రద్దు చేయండి

### కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచాలి అని డిమాండ్ – టి యు సి ఐ

టేకులపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి : సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీలను రద్దు చేయాలి,హైటెక్ కాలనీలో సివిల్ ఇంచార్జికు సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఇండియా టియుసిఐ (అనుబంధ) సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. హైటెక్ కాలనీ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, టియుసిఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపూల సుందర్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు,శుభం అత్యవసరం కార్యక్రమం వల్ల డ్యూటీకి హాజరు కాకపోతే ఆప్సెంట్ గా పరిగణించాలి అని అన్నారు.కానీ సింగరేణిలో మాత్రం పెనాల్టీలు వేసి కాంట్రాక్టర్లు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు అని వారు ఆరోపించారు.






మొదటి రోజు ఒక మాస్టర్, రెండవ రోజు ఆబ్సెంట్ అయితే రెండు మాస్టర్లు మూడవరోజు ఆబ్సెంట్ అయితే మూడు మాస్టర్లకు వచ్చే పైసలు పెనాల్టీలు వేస్తున్నారు. ఇది అనాగరిక చర్య గా యూనియన్స్ నెత్తి నోరు కొట్టుకున్న ఈ పెనాల్టీలు రద్దు చేయడంలేదు అని ఆరోపించారు.కార్మికులు ఈపెనాల్టీల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు ఈ పెనాల్టీల రద్దు విషయంలో జోక్యం చేసుకొని రద్దుచేసే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టు కార్మికుల జీతాల పెంచే విషయములో గవర్నమెంట్ బడ్జెట్ అవసరంలేదన్నారు. మీ నోటి మాట ద్వారా చెబితే చాలు అన్నారు. జీతాలు పెరగక సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారంగా జీతాలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలని రైల్వే సైడ్ లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, లాభాలలో వాటాలో మిగిలిపోయిన కార్మికులకు 5 వేల రూపాయలు సోలార్ తదితర డిపార్ట్మెంట్ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, కాంట్రాక్టు కార్మికుల నాయకులు షఫీ, శివ, బాలు ఉప్పయ్య నాగమణి ఎర్రమ్మ జ్యోతి శారద కౌసల్య రవి సూర్య భోజ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం - ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి : మండల కేంద్రంలోని బొమ్మనపల్లి లో బేతంపూడి సహకార సంఘం పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం వరి ధాన్యం





కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. అలాగే దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు అని అన్నారు. బొమ్మనపల్లి, సంపత్ నగర్, బోడు, టేకులపల్లి లలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ, సొసైటీ డైరెక్టర్లు ఏలూరి కోటేశ్వరరావు, గుడిపూడి కృష్ణార్జునరావ్, ఉల్లోజు ఉదయ్, డీటీ ముత్తయ్య, ఎంపీడీవో రవీందర్రావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, బుర్ర ధర్మయ్య గౌడ్, ఇది గణేష్, పోషాలు, రవి, సర్దార్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం...ఎంఎల్ఏ మట్టా.

**నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన.**

**తుమ్మల,బట్టి,పొంగులేటి మంత్రులు అండదండలు ఉన్నాయి.. అభివృద్ధికి డోకా లేదు.**

**...ఎంఎల్ఏ మట్టా.**

సత్తుపల్లి నవంబర్26 ప్రజా జ్యోతి.

అభివృద్ధి,సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్



మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరిగూడెం లో రు..20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అని, ఇన్ని రోజులు గ్రామపంచాయతీ అద్దె భవనంలో నిర్మిస్తున్నారని తెలుసుకొన్న ఎమ్మెల్యే రు..20 లక్షలు శాంక్షన్ చేపించి,శంకుస్థాపన చేశారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా? అంటే అంగన్వాడి భవనం కావాలని గ్రామస్తులు కోరగా, త్వరలో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు తుమ్మల,బట్టి,పొంగులేటి వారి అండదండలు నాకు మెండుగా ఉన్నాయని, నియోజకవర్గం అభివృద్ధికి డోకా లేదని అన్నారు. ప్రతి నిరుపేద అభివృద్ధి చెందటమే,సంక్షేమ పథకాలు నేరుగా వారికే అందేలా ఉండటానికి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, వంగరి రాకేష్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ,కొప్పుల నరేందర్ రెడ్డి వినుకొండ కృష్ణ,నాగి రెడ్డి తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్ సుపరిశీలించిన స్పెషల్ ఆఫీసర్.

కారేపల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రంలో గల తెలంగాణ స్కూలును సింగరేణి మండల ప్రత్యేక అధికారి జి. గంగాధర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని తనికి చేశారు. విద్యార్థి లతో కలిసి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం వంటలు చేసి స్వచ్ఛమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజ వర్కర్లను ఆదేశించారు. అనంతరం స్కూలు విద్యా బోధనను తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుడికి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల జైరాజు, మోడల్ స్కూల్ హెడ్



మాస్టర్ ప్రేమ్ కుమార్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గ మాల మహానాడు కార్యవర్గం నియమామకం

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

మధిర నియోజకవర్గ మాల మహానాడు కన్వీనర్ గా నల్లపు శేఖర్ కో కన్వీనర్ గా జూపుడి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మధిర పట్టణంలోని గండమాల ప్రసాద్ నివాసంలో జరిగిన మాల మహానాడు ముఖ్య నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసెంబర్ 1 హైదరాబాద్ జింఖాన గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం కోసం ముఖ్య నాయకులు గ్రామ గ్రామాన పర్యటించాలన్నారు. సభ విజయవంతం కోసం గ్రామ గ్రామాన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సింహం గర్జన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమంలో ముత్తమాల మోక్షానందం, గొర్రుముచ్చు బాలస్వామి, మోచర్ల సురేష్, బల్లి విజయకుమార్, బొల్లెద్దు రాజేందర్, వేల్పుల శివ, నీలం రమేష్ బాబు, బుర్రి నాగరాజు, గుడిపూడి నాగరాజు, గుజ్జు బోసు, గుజ్జర్లపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జియంను సన్మానించిన ఖాజా గౌస్ మోయినుద్దీన్

ఇల్లందు, నవంబర్ 26, ప్రజాజ్యోతి:

ఈనెల 30న పదవీ విరమణ చేయనున్న ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను మంగళవారం జేకే ఓసి లో ఆల్ ఇండియా అసంఘటిత ఉద్యోగులు, కార్మికుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖాజా గౌస్ మోహినుద్దీన్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి జాన్ ఆనంద్ ఉత్పత్తి, ఉత్పాదకతతోపాటు కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరిగిందని కొనియాడారు. పట్టణ ప్రజలతోపాటు కార్మికులు, కార్మిక కుటుంబాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జీకే కాలనీ సింగరేణి స్కూల్ క్రీడా మైదానం, 24 ఏరియా రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ లు, లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్పత్తిలో సింగరేణి వ్యాప్తంగా ఇల్లందు ఏరియా ప్రథమ



స్థానంలో నిలిచేందుకు జియం జాన్ ఆనంద్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. అంతేకాకుండా జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు అనుమతులు వచ్చేందుకు నిరంతరం కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రతిభా పాఠశాల గురుకులంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రఘునాథపాలెం స్థానిక గిరిజన ప్రతిభా పాఠశాల గిరిజన గురుకులంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ఆమోదించబడిన సంవత్సరం నుండి విద్యా ఉద్యోగ రాజకీయ వంటి రంగాలలో దేశ ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వాన్ని పొందుతూ సామాజికంగా అందరూ ఎదగగలరని తెలిపి అందుకు కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులందరూ ఉన్నతంగా



ఎదగాలని ఆకాంక్షించారు.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు, బానోత్ ఈశ్వర్ రాజ్యాంగ రచనకు జరిగిన పరిణామాలు, దాని ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాపాడుకోవాలి

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

1949 నవంబర్ 26 తేదీన మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భం గా సుప్రీమ్ కోర్టు ఆదేశాలలో భాగంగా మధిర కోర్టు లో న్యాయవాదులు కోర్టు సిబ్బంది తో న్యాయమూర్తి శ్రీ టి. కార్తీక్ రెడ్డి ప్రమాణం చేయించారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, అదేవిధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బి. పుల్లారావు, వాసంశెట్టి కోటేశ్వరరావు ,సుంకు మోహనదాస్, తూములూరి కృష్ణారావు,చింతల గోపాల్, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, కావూరి రమేష్, నంబూరి జనార్దనరావు,చావలి రామరాజు,టి. వెంకటరావు, కోట జ్ఞానెస్ ,జే.రమేష్ , ఎం .సతీష్, పి.శ్రీనివాస్ ,మహిళా న్యాయవాదులు సునీత, సంధ్య తదితరులతో పాటు %శూజూజూ% జన్ను భద్రయ్య, కోర్టు సూపరింటెండెంట్ సత్యనారాయణ ,శరత్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ..



## వట్టెం దేవస్థానంలో వైభవంగా పుష్పయాగం

నాగర్ కర్నూల్,నవంబర్ 26 (ప్రజా జ్యోతి)

బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం



వైభవంగా పుష్పయాగం నిర్వహించి,అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లకు ఘనంగా పుష్పాభిషేకం నిర్వహించిడం జరిగిందని, పుష్పయాగంలో పెద్ద సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొన్నారని నిర్వాహకులు ఒక ప్రకారణలో తెలిపారు.

## మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన బి ఆర్ నాయుడు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం





నూతన చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి బిఆర్ నాయుడుని శాలువాతో సత్కరించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి నవంబర్ 26:

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా






నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కే సుభాష్ మాట్లాడుతూ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క కృషి ఫలితంగా మనం ఈరోజు స్వేచ్ఛ , సమానత్వము ఉండగలుగుతున్నాము అని అంబేద్కర్ సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కే .గంగాధర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ షిండే జ్ఞానేశ్వర్ మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ జ్ఞానేశ్వర్ సిండే విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందికి ఉద్యోగాలు

### రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాల కల్పన
### రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్
### కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 26(ప్రజాజ్యోతి: పదేళ్లలో రైల్వే శాఖ 5లక్షల ఉద్యోగులను రిక్రూట్ చేసుకుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.. గత దశాబ్ద కాలం (2014 –2024) లో రైల్వే శాఖ ఐదు లక్షల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసిందని, ఇది అంతకుముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం తెలిపారు. నాగ్‌పూర్‌లోని అజనీ రైల్వే గ్రౌండ్‌లో జరిగిన ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ సదస్సులో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయని, రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. 2004 %–% 2014 మధ్య రైల్వే రిక్రూట్‌మెంట్ సంఖ్య 4.4 లక్షలు అని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టడాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. ఇది అంతకుముందెన్నడూ జరగలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బిఎల్ భైరవ, సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ధరమ్‌వీర్ మీనా, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ నీను తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటులో అడుగుపెట్టే ముందు రాజ్యాంగానికి తలవంచాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంజ్ఞను కూడా వైష్ణవ్ అభినందించారు. రాజ్యాంగం పట్ల గౌరవం ప్రతీకాత్మకతకు మించినది.. అది ఆయన చర్యలో ప్రతిబింభిస్తుందన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ కృషిని స్మరించుకునే సావనీర్‌ను వైష్ణవ్ ఆవిష్కరించారు. ముందుగా దీక్షాభూమిలోని సెంట్రల్ మెమోరియల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రెండు రోజుల సదస్సు ఇవ్వాల్టితో ముగియనుంది.

# సరికొత్త జోష్‌తో సింగరేణి వైభవం

మొదటిపేజీ తరువాయి..

ప్రతి అంశాన్ని ప్రభుత్వంతో చర్చించడం వల్ల కొత్త గనుల సమస్యను అధిగమించే దిశగా ముందడుగు వేశారు. కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా వ్యాపారన విస్తరణలో భాగంగా.. థర్మల్, సోలార్, పవన, పంపుడ్ స్టోరేజ్ విద్యుత్ తయారీపై మరింత దృష్టి సారించారు.
పర్యావరణహితానికై కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంట్ సైతం నెలకొల్పారు. చేసింది. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి , యంత్రాల వినియోగాన్ని పెంచడంపై సంస్థవ్యాప్తంగా నిర్వహించిన 'ఉజ్వల సింగరేణి – ఉద్యోగుల పాత్ర' అనే కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఉత్పత్తి, ఉత్పాదక, కార్మికుల బాధ్యత పై ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పెద్దలే శ్రీకారం చుట్టారు. దీనిని సంస్థ సీఎండి, అధికారులు విజయవంతంగా నిర్వహించారు. దీంతో



ప్రస్తుతానికి సోలార్ విద్యుత్ ను బ్యాటరీ స్టోరేజ్ గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. కార్మికుల సంక్షేమంతో పాటు సంస్థ మరింత వృద్ధి వైపు బలమైన అడుగులు వేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

**ఈ ఏడాదిలోపు..**

ఈ ఏడాది సంస్థ ఆర్థిక క్రమశిక్షణతో పాటు, అత్యంత జోష్ తో పనిచేయడం వల్ల మొదటి అర్ధ భాగంలోనే గతానికి కన్నా 36 శాతం అధిక వృద్ధిరేటును నమోదు కష్టంచి పని చేస్తేనే కంపెనీకి, ఉద్యోగులకు మనుగడ ఉంటుందనే విషయాన్ని బలంగా చెప్పగలిగారు. డిపెండింగ్ ఉద్యోగాలను యధావిధిగా కొనసాగిస్తూ.. 1400 మందికి, కొత్త ఉద్యోగ అవకాశాల ద్వారా 600 మంది నిరుద్యోగులకి నియామకాలు జరిపారు. అంతర్గత ఉద్యోగులకు కూడా పదోన్నతికి ఈ ఏడాదే ఎక్కువ మేరా అవకాశాలు కల్పించారు. పర్మినెంట్ ఉద్యోగులకి ఉచిత ప్రమాద బీమాగా రూ. కోటి, కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల రూపాయల పథకాన్ని పూర్తి విధివిధానాలతో అందిస్తున్నారు. నిరుద్యోగులకి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ నెలకొల్పడంతోపాటు, సంస్థవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలలో 80% స్థానికులకే ఇవ్వాలన్న నిబంధనను ఏర్పాటు చేశారు.
చరిత్రలో ఎన్నడు లేని విధంగా సివిల్ సర్వీసెస్ కు సన్నదమవుతున్న వారికి లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని 'రాజీవ్ గాంధీ అభయ హస్తం' పథకం ద్వారా అందిస్తున్నారు. అత్యధికంగా లాభాల వాటా, దీపావళి బోనస్ ను ఉద్యోగులకి అందివడమే కాకుండా.. సంస్థ భవిష్యత్తు ప్రణాళిక కోసం కొంత నిధులను కేటాయించడం ఇదే ప్రథమం. దీన్నిబట్టి అర్థమవుతోంది సంస్థ పునాదులను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి నిబద్ధతతో పనిచేస్తుందోనని. ప్రభుత్వ రంగ సంస్థలకు ఆయా ప్రభుత్వాలు సహకరిస్తే ఎలాంటి సత్ఫలితాలు వస్తాయో.. ప్రస్తుతం సింగరేణి ప్రదర్శిస్తున్న తీరు ఓ నిదర్శనంలా నిలుస్తుంది.

### శ్రామికునికి సర్కార్ తోడైతే ....

సివిల్ సర్వెంట్ అయినప్పటికీ .. అహర్నిషలు పనిచేస్తూ శ్రామికునిగా పేరొందిన అధికారికి రాష్ట్ర సర్కార్ ప్రోత్సాహకం తోడైతే విధి నిర్వహణ కార్మికుల సంక్షేమం సంస్థ వృద్ధిపై నిబద్ధత గల సేవలు ఎలా అందిస్తారో ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్ పని తనం ఇందుకు ప్రత్యక్ష ఉదహరణగా నిలుస్తుంది. కంపెనీలో డైరెక్టర్ పా, ఫైనాన్స్ గా కొనసాగుతున్న ఇతనికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పదోన్నతి కల్పించి సంస్థ బాధ్యతను అప్పగించిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం దిశా నిర్ధేశంతో సింగరేణి పని తీరును మెరుగుపరిచేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. ప్రతీ కార్మికునికి సంస్థ సిఎండిని కలిసే అవకాశం ఇస్తూ "కాంగ్రెస్ ప్రభుత్వం – ప్రజల ప్రభుత్వం" అన్న శీర్షికకు నిబద్ధత కల్పిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలత్ పాటు కోల్ బెల్ట్ ప్రాంతాల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జర్నలిస్టులకు ఇల్లస్థలాల వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాచాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 7 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని ఆక్షేపించారు. ప్రశ్నించే




జర్నలిస్టులను వారి వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని బండి సంజయ్ గుర్తుచేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికి వస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టులు చేసిన తప్పేమిటి. ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష. పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా. నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అ÷–దదె కట్టలేక, పిల్లల ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయి' అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
'ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అలాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అలాగాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే తాము చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం' అని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## డిసెంబర్ 4న పెద్దపల్లిలో సీఎం విజయోత్సవ సభ..

మొదటిపేజీ తరువాయి..

9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తుండటంతో పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అందుకు పెద్దపల్లి జిల్లా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో పర్యటిస్తారు. ఆ రోజు నిరుద్యోగ యువతితో భారీ బహిరంగ సభ నిర్వహించి ఇటీవల వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపికైన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. అందుకు భారీ బహిరంగ సభకు అనువైన స్థలాన్ని అధికారులు పరిశీలించారు.



పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులతో కలిసి పెద్దకల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. సభా స్థలాన్ని పరిశీలించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుపుతుందని తెలిపారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సీఎం టూర్ ప్రజా పాలన విజయోత్సవ సభ సందర్భంగా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పెద్దకల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## మాగనూరు పాఠశాలలో మూడోసారి ఫుడ్ పాయిజన్

మొదటిపేజీ తరువాయి..

ఆందోలంకరణంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ జిల్లా జనరల్ ఆస్పత్రికి ఐదున్నర గంటల ప్రాంతంలో అంబులెన్స్ లో తరలించారు. తిరిగి దీపిక అనే 9వ తరగతి విద్యార్థిని పల్స్ పడిపోయి పరిస్థితి ఆందోళన ఘనంగా ఉండడంతో 6:45 గంటల ప్రాంతంలో అంబులెన్స్లో మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారం రోజుల్లో రెండవసారి మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థకు గురి కోవడం స్థానికంగా ఆందోళన కలిగిస్తుంది. గత బుధవారం రోజు జరిగిన అనంతరం అధికారులు అప్పటివరకు వంట ఏజెన్సీ నిర్వహిస్తున్న ఏజెన్సీ సభ్యులను తొలగించి స్టాక్ ఉన్న బియ్యం కూడా తొలగించి కొత్తగా బియ్యం స్టాక్ ను పంపించారు. వారం రోజులుగా అధికారులు దగ్గరుండి వంట చేయించి విద్యార్థులకు భోజనం పెడుతున్నారు. అయితే మంగళవారం మధ్యాహ్నం భోజనం చేశాక కొద్దిసేపటి తర్వాత విద్యార్థులు వాంతులు విరోచనాలు



కడుపు నొప్పితో బాధపడి అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులతో పాటు స్థానిక తహశీల్దార్ సురేష్ కూడా విద్యార్థులకతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు .అస్వస్థతకు గురైన విద్యార్థులను మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు ఆసుపత్రికి వచ్చిన సమయంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం జరిగింది. అందుబాటులో ఉన్న సిబ్బంది వెంటనే స్పందించి విద్యార్థులకు చికిత్సలు



ప్రారంభించారు. అనంతరం డాక్టర్లు అక్కడికి చేరుకుని వైద్య సేవలు ప్రారంభించారు. అనంతరం దీపిక అనే విద్యార్థిని పల్స్ పడిపోవడంతో ఆ అమ్మాయిలు కూడా మహబూబ్నగర్ జల్లాస్పత్రికి తరలించారు .ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటన తెలిసిన వెంటనే స్థానిక మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, పాటు మాజీ జెడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ పి.నరసింహ గౌడ్, కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ నాయకులు ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేలా వైద్యులను కోరారు. డిఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి విద్యార్థులను పరీక్షించి స్థానిక డాక్టర్లకు పలు సూచనలు చేసి వైద్యం అందించారు. మొత్తం మీద రెండోసారి మాగునూరు పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థుల స్వస్థకు గురికోవడం ఆందోళన కలిగిస్తుంది. మహబూబ్నగర్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం విద్యార్థులకు మెరుగైన వాయిద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

మొదటిపేజీ తరువాయి..

వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.

## గెలిస్తే సరేసరి.. లేకుంటే ట్యాంపరింగా?

మొదటిపేజీ తరువాయి..

దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎం విధానాన్ని రద్దు చేసి తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారని, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. 'ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు. ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు. బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?' అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.

## డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి

హైదరాబాద్,నవంబర్26(ప్రజాజ్యోతి: సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్లు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ ఛైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967